ప్రజాశక్తి

ఆదివారం 23 మార్చి 2025 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

సైకిల్ ర్యాలీని ప్రారంభిస్తున్న దృశ్యం

దేశ రక్షణలో..
సిఐఎస్ఎఫ్ పాత్ర అభినందనీయం

- ఎస్పీ ఏఆర్ దామోదర్
- సైకిల్ ర్యాలీ ప్రారంభం

ర్యాలీలో పాల్గొన్న ఎస్పీ దామోదర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

దేశ శాంతిభద్రతల్లో కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం (సిఐఎస్ఎఫ్) ప్రముఖ పాత్ర పోషిస్తుందని, తీర ప్రాంత పరిరక్షణకు ప్రజలను మమేకం చేసేందుకే లక్ష్యంగా చేపట్టిన సైకిల్ ర్యాలీ అభినందనీయమని జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్ తెలిపారు. తొలుత సముద్ర మార్గం ద్వారా ఉగ్రవాదులు రాకుండా, మాదక ద్రవ్యాల రవాణా సాగకుండా చూడటంలో తీర ప్రాంత ప్రజలు కీలకంగా ఉండాలని ఆకాంక్షిస్తూ సిఐఎస్ఎఫ్ జవాన్లు చేపట్టిన సైకిల్ ర్యాలీ శనివారం ▶ 2లో

తెరపైకి డీలిమిటేషన్

- పార్లమెంటు స్థానాలు తగ్గిపోతాయనే ఆందోళన
- స్థానాలు కుదించకుండా చేయాలని పార్టీల అభ్యర్థనలు
- జిల్లాల పునర్విభజన జాప్యానికి డీలిమిటేషన్ ఓ కారణమా?



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

పార్లమెంటు స్థానాల పునర్విభజన ప్రక్రియ తెరపైకి వచ్చింది. ఎప్పుడో 2026లో జరగాల్సిన ఈ ప్రక్రియ ఇప్పుడే మొదలైందనే చర్చ సాగుతోంది. దీనిపై ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాల్లో ఆందోళన కూడా మొదలైంది. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ చేయాలని కేంద్రం నిర్ణయించింది. అందుకు జనాభా లెక్కలు కూడా తయారుచేయలేదు. 2021లో జరగాల్సిన జనాభా లెక్కల ప్రక్రియ కరోనా వల్ల వాయిదా పడింది. అది జరగకుండానే డీలిమిటేషన్ చేయడంపైనా పలు పార్టీలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. కేంద్రం ఎంచుకున్న ప్రస్తుత విధానం వల్ల దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు తగ్గిపోయానే ఆందోళన కూడా పెరిగింది. రాష్ట్రంలోనూ సీట్ల సంఖ్య తగ్గుతుందని అంచనా. జిల్లాలో ప్రస్తుతం ఒక స్థానం ఉంది. కేంద్రం ఎంచుకున్న గణాంకాల ప్రకారం ఈ స్థానంలోనూ ఓటర్ల సంఖ్య తగ్గే అవకాశాలున్నాయా? పరిధి తగ్గుతుందా? అనేదీ చూడాలి. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 12 నియోజకవర్గాలున్నాయి. ఒంగోలు, బాపట్ల, నెల్లూరు పార్లమెంటు స్థానాల్లో ఈ నియోజకవర్గాలున్నాయి. అయితే గత ప్రభుత్వ హయాంలో జిల్లాల పునర్విభజన ప్రక్రియలో పార్లమెంటు స్థానం ఒక జిల్లాగా చేశారు. వాటిల్లోనూ హేతుబద్ధత కనిపించలేదు. దీంతో జిల్లాల పునర్విభజన ప్రక్రియను సవరించి కొత్త జిల్లాలు ఏర్పాటు చేయాలనే చర్చ ఉంది. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు మార్కాపురం జిల్లా ఏర్పాటుతో పాటు అద్దంకి, కందుకూరు నియోజకవర్గాలను ఒంగోలు జిల్లాలో విలీనం చేసేందుకు హామీ ఇచ్చారు. దానిపై ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదు. డీలిమిటేషన్ ప్రక్రియ ఉన్నందున తర్వాత నిర్ణయం తీసుకోవాలనే ఆలోచనలో ఉన్నారు. మళ్లీ మార్పులు చేర్పులు చేయాల్సి వస్తే ఆటంకంగా మారతాయనే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. అందుకే జిల్లాల విషయంపై ఎంత ఒత్తిడి వచ్చినా సిఎం చంద్రబాబు దానిపై ముందుకు పోవడం లేదు. హామీ అమలుచేస్తామనే మాట పదేపదే చెబుతున్నారు. ఇప్పుడు డీలిమిటేషన్ వ్యవహారం తెరపైకి వచ్చింది. 2011 జనాభా లెక్కల ప్రకారం పార్లమెంటు స్థానాలు ఖరారు చేయాలనే ఆలోచనలో ఉన్నారు. ఇదే జరిగితే రాష్ట్రంలో స్థానాలు తగ్గుతాయని భావిస్తున్నారు. పార్లమెంటు స్థానాల పరిధి కూడా తగ్గనుంది. ప్రస్తుతం జిల్లాలో 2011 లెక్కల ప్రకారం 22.88 లక్షల మంది ఉన్నారు. మళ్లీ జనాభా లెక్కల ప్రక్రియ జరగలేదు. పెరుగుదల ఎంతనేదీ స్పష్టత లేదు. దక్షిణాది రాష్ట్రాల్లో చేపట్టిన విధానాల వల్ల ▶ 2లో

ప్రభుత్వ భూమిపై
అధికార పార్టీ నేతల కన్ను.!

- ఆక్రమణకు అడ్డుపడుతున్నాడని సిపిఎం నేతపై దాడి..
- అక్రమంగా కేసు నమోదు చేయాలని పోలీసులపై ఒత్తిడి..

ఆక్రమించాలనుకుంటున్న ప్రభుత్వ భూమి

ఏడుకొండలుపై దాడి చేస్తున్న మహిళ

ప్రజాశక్తి-మార్కాపురం

అధికారంలోకి రాగానే కొందరు రాజకీయ నేతలు ఆదాయం కోసం అడ్డదారులు ఎంచుకుంటున్నారు. ఒక్కసారిగా పెద్దమొత్తం లో సంపాదించేందుకు నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భూములను కొట్టేయాలనే ఆలోచనలో ఉన్నారు. ప్రభుత్వ భూముల్లో కూడా ఖరీదైన వాటిని దక్కించుకునేందుకు ముందుగా పన్నాగం పన్నుతున్నారు. ప్రభుత్వ భూమి ఆక్రమణకు అడ్డుపడుతున్న వారిని సైతం బెదిరిస్తున్నారు. దాడికి పాల్పడుతున్నారు. అంతే కాదు అడ్డుపడే వారిపై అక్రమ కేసులు పెట్టాలని పోలీసులపై ఒత్తిడి పెరుగుతోంది.!

మార్కాపురం మండలంలోని పెద్ద నాగులవరం గ్రామంలో సర్వే నెంబరు 173/1ఎలో 12.75 ఎకరాల భూమి ఉంది. ఈ భూమి ఆసాంతం నాగులవరం రహదారికి ఆనుకొని ఉంది. ఆ భూమి కూడా ఊరి అంచుల్లో ఉంది. నివాసాలకు యోగ్యంగా ఉన్నందున దాని విలువ పెరిగింది. పెద్ద నాగులవరం గ్రామం మార్కాపురం పట్టణానికి కూతవేటు దూరంలో ఉంది. ఎప్పుడైనా మార్కాపురం మున్సిపాలిటీలో కలిసే అవకాశం లేకపోలేదు. అక్కడ నివేశన స్థలాల రేటు బాగానే ఉంది. ప్రస్తుతం అక్కడి ప్రభుత్వ పోరంబోకు భూమి కుంట స్థలం రూ.5 లక్షలు పలుకుతోంది. ఒక్కో ఎకరంలో 40 కుంటల స్థలం ఉంటుంది. ఈ లెక్కన రూ.2 కోట్లంటే తక్కువే. ఆ విధంగా లెక్కిస్తే అక్కడి భూమి విలువ రూ.24 కోట్లకు పైగా ఉంటుంది. ఆ గ్రామంలో అధికార పార్టీలో పెత్తనం సాగించే ఓ కుటుంబంలోని నలుగురు అన్నదమ్ములు దానిపై కన్నేశారు. కొంతకాలంగా ఆక్రమణల ప్రయత్నంలో ఉన్నా... విఫలమవుతూనే ఉన్నారు. దాన్ని సొంతం చేసుకుంటే ఏకంగా రూ.పాతిక కోట్ల ఆస్తి ఇట్టే వచ్చిపడుతుంది.

ఆక్రమణల ప్రయత్నాన్ని ఆ గ్రామంలో ఎవ్వరూ అడ్డుకోవడం లేదు. అధికార, ప్రతిపక్ష పార్టీలు ఒక్కటయ్యాయి. సిపిఎం మాత్రం దాన్ని అంగీకరించలేదు. ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురికాకూడదని అదే గ్రామానికి చెందిన సిపిఎం నాయకులు తురకా ఏడుకొండలు అడ్డుపడుతున్నాడు. అక్కడ ఏమి జరిగినా అధికారులకు సమాచారం చేరవేస్తున్నారు. ఖరీదైన భూమిలో పేదలకు నివాసాలు ఏర్పరచాలే గానీ ఓ కుటుంబం సొంతం చేసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. సిపిఎం నాయకులు ఏడుకొండలు చేసిన పనికి అధికార పార్టీ నేతలకు కోపం వచ్చింది. ఆక్రమణను అడ్డుకుంటావా అంటూ ఆక్రమించాలనుకున్న కుటుంబంలో నుండి ఓ మహిళను దాడికి పురమాయించారు. అందరూ చూస్తుండగా ఏడుకొండలు ఇంటికి వెళ్లి ఆమె చెప్పుతో దాడి చేసింది. మహిళ కావడంతో ఏడుకొండలు మిన్నకుండిపోయారు. ఈ ఘటన జరిగే సమయంలో ఓ వ్యక్తి వీడియో చిత్రీకరించాడు. ఈ ఘటన అదే గ్రామంలో శుక్రవారం సాయంత్రం జరిగింది. మనస్తాపం చెందిన ఏడుకొండలు మార్కాపురం రూరల్ పోలీసులను ఆశ్రయించాడు. న్యాయం చేయాలని, తనకు రక్షణ కల్పించాలని, దాడి చేసిన వారిని శిక్షించాలని ఫిర్యాదు ▶ 2లో

జలశక్తి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి స్వామి

ప్రజల భాగస్వామ్యంతో 'నీటి సంరక్షణ' ▲ 8లో

ఏసీబీ వలలో 'గురుకుల' ప్రిన్సిపల్

రూ.17,500 తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు

నగదుతో పట్టుబడిన ప్రవీణ్‌కుమార్

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తిలోని గిరిజన గురుకుల కళాశాలలో ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్న ఎం.ప్రవీణ్‌కుమార్ ఏసీబీ వలలో చిక్కారు. రూ.17,500 లంచం తీసుకుంటుండగా ప్రవీణ్ కుమార్‌పై దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏసిబి డిఎస్‌పి శిరీష మాట్లాడుతూ ఎం.ప్రవీణ్‌కుమార్ స్థానిక గిరిజన గురుకుల కళాశాలలో ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కళాశాలలో పనిచేస్తున్న ఒక ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి తమ వద్దకు వచ్చి ప్రిన్సిపాల్ ఎం.ప్రవీణ్‌కుమార్ తనను వేసవి సెలవుల్లో పని చేసినట్లు ధృవీకరించినందుకు రూ.17,500 లంచం అడుగుతున్నాడని చెప్పారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి ఇచ్చిన ఫిర్యాదు మేర తాము శనివారం ప్రిన్సిపల్ ఎం.ప్రవీణ్ కుమార్ నివాసంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి నుంచి రూ.17,500 లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏసీబీ సిఐలు రమేష్, శేషు, ఎస్సైలు ప్రసాద్, మస్తాన్ షరీఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

తెరపైకి డీలిమిటేషన్

(మొదటిపేజీ తరువాయి)

జనాభా తగ్గుదల మాత్రం ఉందని పార్టీలు తమ అభిప్రాయంలో కేంద్రానికి తెలియజేస్తున్నాయి. వైసిపి నుంచీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి కూడా ప్రధానికి లేఖ రాశారు. ఇప్పుడున్న జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ చేస్తే సీట్లు తగ్గుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. దామాషా ప్రకారం ప్రతి రాష్ట్రానికి సీట్ల కేటాయింపుపై రాజ్యాంగ సవరణ చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. దీని వల్ల రాష్ట్రాల్లో సీట్లు అలాగే ఉంటాయని పేర్కొన్నారు. 16 అంశాలతో వైసిపి డీలిమిటేషన్‌పై లేఖ రాసింది. దీనిపై కూటమిలోని తెలుగుదేశం, జనసేన పార్టీలు తమ వైఖరిని స్పష్టంగా వెల్లడించాల్సి ఉంది. వామపక్షాలు దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు తగ్గకుండా ప్రక్రియ చేపట్టాలని కోరుతున్నాయి. రాష్ట్రంలోనూ ఎంపీ స్థానాలు తగ్గకుండా చూడాలని కోరుతున్నాయి. మరో వైపు రాష్ట్రంలో అసెంబ్లీ స్థానాలపైనా చర్చ ఉంది. ఈ ప్రక్రియలోనే అసెంబ్లీ స్థానాలను కూడా పెంచుకోవచ్చని విభజన చట్టంలో పేర్కొన్నారు. వాటిపైనా ఇప్పుడు పార్టీల్లో తర్జనభర్జన సాగుతోంది. 2009 ఎన్నికల నాటికి అసెంబ్లీ నియోజక వర్గాల పునర్విభజన జరిగింది. అంతకు ముందున్న కొన్ని నియోజకవర్గాలు పోయాయి. విలీనంలో కొత్త నియోజక వర్గాలు వచ్చాయి. దీనిపైనా పార్టీల్లో చర్చ సాగుతోంది. ఎలా జరుగుతుంది? ఏపీ నియోజకవర్గాల్లో మార్పులు చేర్పులుంటాయనే దానిపై ఎవరి అంచనాల్లో వాళ్లున్నారు.

ప్రభుత్వ భూమిపై అధికార పార్టీ నేతల కన్ను

(మొదటిపేజీ తరువాయి)

చేశాడు. పోలీసులు మాత్రం ఆ ఫిర్యాదును పట్టించుకోవడం లేదు. అధికార పార్టీ ఒత్తిడితో కేసు నమోదు చేయవద్దని హుకుం జారీ చేశారు. సిపిఎం నేతలు కేసు నమోదు చేయాలని ఒత్తిడి చేస్తే రెండు కేసులు నమోదు చేయాలని, ఏడుకొండలుపై కేసు బలంగా ఉండాలని పోలీసులపై ఒత్తిడి జరుగుతోంది. పోలీసుల తీరు బాధితులకు అనుకూలంగా లేకపోగా... అక్రమార్కులకు వత్తాసు పలికేలా ఉందనే చర్చ సాగుతోంది.

సిఐఎస్ఎఫ్ పాత్ర అభినందనీయం

(మొదటిపేజీ తరువాయి)

ఒంగోలు జిల్లా పోలీస్ కార్యాలయానికి చేరుకుంది. జవాన్లకు పోలీసులు, ఎన్‌సిసి విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ర్యాలీలో పాల్గొన్న సిఐఎస్ఎఫ్ సిబ్బందిని జిల్లా ఎస్పి అభినందిస్తూ వారు చూపుతున్న దేశభక్తి, అంకితభావాన్ని ప్రశంసించారు. సిఐఎస్ఎఫ్ సముద్ర తీర సైకిల్ ర్యాలీని జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్, సిఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ సంజీత్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సిఐఎస్ఎఫ్ దేశం నలుమూలల అంతర్గత పరిరక్షణలో ప్రముఖ పాత్ర పోషిస్తోందని, దేశంలో అత్యున్నత ప్రమాణాలతో భద్రతను అందిస్తున్న పారా మిలటరీ దళం సిఐఎస్ఎఫ్ అని తెలిపారు. సముద్ర తీర ప్రాంత ప్రజలలో దేశ భద్రత, సమైక్యతను పెంపొందించి దేశ, రాష్ట్ర, జిల్లా ప్రజలను సిఐఎస్ఎఫ్ సిబ్బందితో మమేకం చేస్తూ ర్యాలీ చేపట్టడం గొప్ప విషయమన్నారు. దారి పొడవునా తీరంలో ఉన్న ప్రజలకు వీరు భద్రతపై అవగాహన కల్పిస్తూ ఈ నెల 7న పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కోల్‌కత్తాలో ర్యాలీ మొదలైందని 31న కన్యాకుమారి చేరుకుంటుందన్నారు. సీనియర్ కమాండెంట్ సంజీత్ కుమార్ మాట్లాడుతూ సంఘ విద్రోహ శక్తులకు తీరప్రాంత గ్రామాల నుంచి చొరబాట్లు ఉండకూడదని ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గుజరాత్‌లోని వెస్ట్ కోస్ట్ లక్పత్ పోర్టు నుంచి 50 మంది, కోల్‌కత్తా నుంచి 50 మంది సైకిలిస్టులు ఇరువైపుల నుంచి కన్యాకుమారి చేరుకుంటారన్నారు. ఇప్పటి వరకు 16 రోజులు సైకిల్ ర్యాలీ ద్వారా ప్రయాణించామన్నారు. ఈ ర్యాలీలో 14 మంది మహిళ జవాన్లు కూడా ఉన్నారు. కార్యక్రమంలో సిఐఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ విక్రమ్ సింగ్, ఏఎస్పి(అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఆర్ అడిషనల్ ఎస్పి అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పి ఆర్.శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్పి శ్రీనివాసరావు, ఎస్ బి ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర, ఐటి కోర్ .సూర్యనారాయణ, సిఐలు నాగరాజు, అజయ్ కుమార్, శ్రీనివాసులు, ఒంగోలు ట్రాఫిక్ సిఐ వై.పాండు రంగారావు, ఆర్ఐలు సీతారామి రెడ్డి, రమణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎక్సైజ్ సిఐకి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

మద్యం దుకాణం వద్దని నిరసన

ప్రజాశక్తి - రేపల్లె

నిధనలకు విరుద్ధంగా మద్యం దుకాణం ఏర్పాటు చేసే అడ్డు కుంటామని సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ తెలిపారు. రేపల్లె ప్రభుత్వ జూనియర్ కాలేజ్, విద్యాసంస్థలకు 100 మీటర్ల దూరం నిబంధనను అతిక్రమించి నూతనంగా ఏర్పాటు చేస్తున్న మద్యంషాపు, పేటేరులో ప్రజల నివాసాల మధ్య మద్యం షాపు ఏర్పాటును నిలుపుదల చేయాలని సిపిఎం,ప్రజ సంఘాల ఆధ్వర్యంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ వద్ద శనివారం నిరసన తెలిపారు. అనంతరం సిఐ దివాకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిహెచ్. మణిలాల్ మాట్లాడుతూ రేపల్లె పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కాలేజి, పాలిటెక్నిక్ కాలేజి,ప్రభుత్వ హైస్కూల్ ముఖ ద్వారానికి సుమారు 70 మీటర్లలో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్‌లో మద్యం షాపు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నిబంధనల ప్రకారం విద్యాసంస్థలకు 100 మీటర్ల వ్యవధిపైనే మద్యం షాపును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా పేటేరు గ్రామంలో ప్రజల నివాసాల మధ్య మద్యంషాపు ఏర్పాటు చేయడానికి ఏర్పాటు చేస్తుననట్లు తెలిపారు. దీనిపై స్థానిక మహిళలు, విద్యార్థులు ఆందోళన చేపట్టినట్లుతెలిపారు. ఈ మద్యం దుకాణాల ఏర్పాటును నిలుపుదల చేయాలని కోరారు. విద్యా సంస్థల దగ్గర మద్యం షాపును ఏర్పాటు చేస్తే ప్రజా సంఘాల మద్దతు కూడగట్టి అడ్డుకుంటామని తెలిపారు,ఈ కార్యక్రమంలో సిపిఎం, విద్యార్థి, సామాజిక, నాయకులు కే.రమేష్, వై.కిషోర్, కే.ఆశీర్వాదం, డి.అగస్టీన్, వై.నవీన్,వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో అప్రమత్తంగా ఉండాలి

ఎంపిపి డివి.లలిత కుమారి

ప్రజాశక్తి- భట్టిప్రోలు

వేసవిలో ప్రజలు అప్రత్తమంగా ఉండాలి ఎంపిపి డివి.లలిత కుమారి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. గ్రామాలలోని వైద్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు వేసవి దష్బ్యా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎ డిఒ ఎస్.వెంకటరమణ, ఆర్డబ్ల్యుఎస్ ఎఇ శివకష్ణ, పంచాయతీరాజ్ శాఖ ఎఇ పంచాయతీరాజ్ సేతు రామ చంద్రరావు ,ఏపీవో శివ పార్వతి ,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి లలితకుమారి

టెండరు ప్రకటన

గ్రామ పంచాయతి కార్యాలయము – చదలవాడ

ఆర్.ఓ.సి. నెం. 0009/GP/Misc/2025 **తేది : 22/3/2025**

బాపట్ల జిల్లా వేమూరు (మం), చదలవాడ గ్రామ పంచాయతికి ఈ దిగువ తెలిపిన షెడ్యూల్‌లో చూపబడిన సామాన్లు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు ఈ దిగువ సంతకం చేసిన వారిచే 27.03.2025 తేది గురువారం సాయంత్రం 3.00గం.ల వరకు స్వీకరించబడి, అదే రోజు 4.00గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు దాఖలు చేయువారు టెండరు ధరావత్తు చెల్లించి రశీదు పొంది టెండరును జతపరచవలెను. ఇతర విషయములకు ఆఫీసు పనిచేయు వేళలయందు సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	సప్లయి చేయవలసిన సామలనుల వివరములు	టెండరు ధరావత్తు
1	2025-26 సం॥మునకు పబ్లిక్ హెల్త్ సామానులు సప్లయి చేయుట	100.00
2	2025-26 సం॥మునకు మంచినీటి పంపుల విడి భాగములు సరఫరా చేయుట	100.00
3	2025-26 సం॥మునకు పి.డబ్ల్యు.ఎస్. సామానులు సరఫరా చేయుట	100.00
4	2025-26 సం॥మునకు స్టేషనరీ సామానులు సరఫరా చేయుట	50.00

షరతులు వర్తిస్తాయి : అంతిమ నిర్ణయాధికారము గ్రామ పంచాయతికి కలదు

సం॥ యం. ఆంజనేయప్రసాద్
పంచాయతి కార్యదర్శి, గ్రామ పంచాయతి, చదలవాడ

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-వేటపాలెం

ప్రజల దాహార్తి తీర్చేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చీరాల రూరల్ సీఐ శేషగిరిరావు తెలిపారు. వేటపాలెం పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని శనివారం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో వేటపాలెం ఎస్ఐ మీసాల వెంకటేశ్వర్లు , పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

శ్రీరాములు మొరిమి శెట్టి, తండ్రి ఎం రామయ్య, వయసు 47 సంవత్సరములు, పాస్పోర్ట్ నెంబర్: M8927522.వెంకట సుహాసిని మొరిమిశెట్టి, భర్త శ్రీరాములు, వయసు 41 సంవత్సరము, పాస్పోర్ట్ నెంబర్: N8546769. ఇంటి నుండి ఒంగోలు వెళ్లేందుకు బేస్తవారిపేట బస్టాండ్ నందు పైన పేర్కొన్న పాస్పోర్టు పోయినవి. పాస్పోర్టు దొరికిన వారు ఈ క్రింది నెంబర్ను సంప్రదించగలరు. **మొబైల్ నెంబర్ : 9989677031.**

మహారాజ శ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No. 18/2022

చెరుకూరి వెంకట సుబ్బారావు ... వాది
వర్సెస్
నీలం వెంకటరావు ... ప్రతివాది

టు,
నీలం వెంకట రావు,
తండ్రి వెంకట సుబ్బయ్య,
R/o. ఎదురాళ్ళపాడు గ్రామం,
కొనకనమిట్ల మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావా తేది : 25-03-2025 దిన మీ నోటీసు కొరకు ఉన్నది. కావున పై నెంబర్ దావా యందు మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యెడల తేది: 25-03-2025న ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేక లాయర్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనిచొ మీ పరోక్షమును తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తరువులు మేరకు //

తేది : 23-03-2025.
వాయిదా తేది: 25-03-2025.

ఇట్లు.
వరికూటి నాగరాజు, B.Com., B.L.
వాది తరుపున అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ : 89855 63337,
9440140498.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 323/2021

తోట నరసింహులు .. వాది
వర్సస్
శిద్దాటపు చిన్న వెంకటేశ్వర్లు వగైరాలు ...ప్రతివాదులు

To
ప్రతివాదుల చిరునామా

D6) షేక్ పర్వీన్ బేగమ్
భర్త లేట్ షేక్ మస్తాన్ వలి,
ముస్లిం, వయస్సు 47 సం.లు,గృహిణి,
నివాసం: అనుములపల్లి గ్రామం,
రాచర్ల మండలం, ప్రకాశం జిల్లా.

D7)షేక్ అబ్దుల్ అజిద్
తండ్రి లేట్ షేక్ మస్తాన్ వలి,
ముస్లిం, వయస్సు 24 సం.లు, విద్యార్థి,
నివాసం: అనుములపల్లి గ్రామం,
రాచర్ల మండలం, ప్రకాశం జిల్లా.

D8)షేక్ షబానా బాను
తండ్రి లేట్ షేక్ మస్తాన్ వలి,
ముస్లిం, వయస్సు 22 సం.లు, విద్యార్థిని,
నివాసం: అనుములపల్లి గ్రామం,
రాచర్ల మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది మీవగైరాలపై దావా ప్లయింటు పరిహారం కోరుతూ దావాను దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పైకోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 25-03-2025 వ తేదీ యున్నది. మీరు వాయిదా రోజు ఉదయం 10.30 నిమిషాలకి మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావా విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 22-03-2025 ఇట్లు
శ్రీ బి.డి గిరి
శ్రీ తురగా ఈశ్వర అంజనీకుమార్.
వాది తరపు అడ్వకేట్స్,
గిద్దలూరు.

టెండర్ ప్రకటన

గ్రామపంచాయతీ కార్యాలయము, గొరిగపూడి

బాపట్ల జిల్లా, భట్టిప్రోలు మండలం, గొరిగపూడి గ్రామ పంచాయితీకి ఈ దిగువ షెడ్యూల్డ్ దాఖల సామాన్లు సరఫరా చేయుటకు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయం నందు ది.28.3.25 న మధ్యాహ్నం 11:00 గంటలకు స్వీకరించబడి అదే రోజు మధ్యాహ్నం 11:30 గం.లకు హాజరైన టెండర్దారుల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి వారిచే తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్ ధరావత్తులు చెల్లించి రసీదును టెండర్లకు జతచేయవలెను. ధరావతు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. షరతులకు లోబడి మాత్రమే టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరముల కొరకు కార్యాలయ పని వేళల్లో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము.	ధరావతు సొమ్ము
1.	2025-26 సం.నకు ప్రజారోగ్య సామాన్లు సరఫరా చేయుట,	100
2.	2025-26 సం.నకు పంపు సామాన్లు సరఫరా చేయుట ,	100
3.	2025-26 సం.నకు పిడబ్ల్యూఎస్ సామాన్లు సరఫరా చేయుట,	100
4.	2025-26 సం.నకు స్వీపర్ కం నైట్ వాచ్మెన్ పోస్టు-1, 100	
5.	2025-26 సం.నకు మోటారు ఆపరేటర్-1	100
6.	2025-26 సం.నకు ఎలక్ట్రీషియన్ -1,	100

సం//జి.శ్రీనివాసరావు,
గ్రామపంచాయతీ కార్యదర్శి, గొరిగపూడి

టెండర్ ప్రకటన

ఆర్.సి నం.12/2025 **గ్రామపంచాయతీ కార్యాలయము, పల్లెకోన**

బాపట్ల జిల్లా, భట్టిప్రోలు మండలం, పల్లెకోన గ్రామ పంచాయితీకి ఈ దిగువ షెడ్యూల్డ్ దాఖల సామాన్లు సరఫరా చేయుటకు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు గ్రామపంచాయతీ కార్యాలయం నందు ది.29.3.25 న ఉదయం 11:00 గంటలకు స్వీకరించబడి అదే రోజు ఉదయం 11:30 గం.లకు హాజరైన టెండర్దారుల సమక్షంలో పంచాయతీ కార్యదర్శి వారిచే తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్ ధరావత్తులు చెల్లించి రసీదును టెండర్లకు జత చేయవలెను. ధరావతు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. షరతులకు లోబడి మాత్రమే టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరముల కొరకు కార్యాలయ పని వేళల్లో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పని వివరము.	ధరావతు సొమ్ము
1.	2025-26 సం.నకు ప్రజారోగ్య సామాన్లు సరఫరా చేయుట,	100
2.	2025-26 సం.నకు పంపు సామాన్లు సరఫరా చేయుట ,	100
3.	2025-26 సం.నకు పిడబ్ల్యూఎస్ సామాన్లు సరఫరా చేయుట,	100
4.	2025-26 సం.నకు స్వీపర్ కం నైట్ వాచ్మెన్ పోస్టు-1, 100	
5.	2025-26 సం.నకు మోటారు ఆపరేటర్-1	100
6.	2025-26 సం.నకు ఎలక్ట్రీషియన్ -1,	100

సం// కోట.శ్రీనివాసరావు,
గ్రామపంచాయతీ కార్యదర్శి, పల్లెకోన

లారీని ఢీకొన్న స్కూలు బస్సు

12 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలు

విద్యార్థులను పరామర్శించిన ఎస్‌పి దామోదర్

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

ఆగి ఉన్న లారీని ఢీకొని స్కూల్ బస్సు ఢీకొన్న ప్రమాదంలో 12 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ సంఘటన నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరు సమీపంలో శనివారం తెల్లవారు జామున జరిగింది. గాయపడిన వారిని జిల్లా ఎస్‌పి ఏఆర్ దామోదర్ కిమ్స్ ఆస్పత్రిలో పరామర్శించారు. స్థానికులు పోలీసుల వివరాల మేరకు.. కృష్ణాజిల్లా మచిలీపట్నంకు చెందిన విద్యార్థులు విహార యాత్ర నిమిత్తం వస్తుండగా వీరి బస్సు ఉప్పుగుండూరు మధ్యలోని చెక్ డ్యాం సమీపంలో ఆగి ఉన్న లారీని ఢీకొట్టింది. పెద్దశబ్దం రావడంతో నిద్ర మత్తులో ఉన్న విద్యార్థులు ఒక్కసారిగా ఉలిక్కిపడి లేచారు. బస్సులో ప్రయాణిస్తున్న 12 మంది విద్యార్థులకు స్వల్ప రక్త గాయాలు అయ్యాయి. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ బి.శ్రీకాంత్ సంఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన వారిని 108లో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. కేసు నమోదు చేశారు. ప్రమాద సంఘటన తెలుసుకున్న ఎస్‌పి ఏఆర్ దామోదర్ కిమ్స్ హాస్పిటల్‌లో విద్యార్థులను పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆసుపత్రిలోని డాక్టర్లు తో మాట్లాడి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులతో మాట్లాడి వారి తల్లిదండ్రుల ఫోన్ నెంబర్లకు వీడియో కాల్ చేసి మాట్లాడించారు. అనంతరం విద్యార్థులకు పౌష్టికాహారం ఇతర అవసరాల నిమిత్తం ఉపాధ్యాయునికి నగదు అందజేశారు. పోలీసు శాఖ అన్ని విధాలుగా సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రమాదానికి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయన వెంట ఒంగోలు డిఎస్‌పి ఆర్ శ్రీనివాసరావు, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు వన్ టౌన్ సిఐ నాగరాజు, ఒంగోలు టు టౌన్ సిఐ శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా ఎస్ఐ అజయ్ కుమార్, ఒంగోలు ట్రాఫిక్ సిఐ పాండు రంగారావు, ఎస్ఐలు బి.శ్రీకాంత్, అజయ్ బాబు ఉన్నారు.

లారీని ఢీకొన్న బస్సు

వైద్యశాలలో విద్యార్థులను పరామర్శిస్తున్న ఎస్‌పి

కార్యకర్తలు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా పని చేయాలి

ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని జవహర్‌నగర్‌లో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మార్కాపురం మండల కార్యకర్తల సర్వసభ్య సమావేశం శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త తన శక్తి మేర పనిచేయాలని, నాయకులు దానికి తోడ్పాటు అందించాలని కోరారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి చోట విజయం సాధించాలని దానికి ఇప్పటినుంచే సన్నద్ధం కావాలని కోరారు. ప్రతి గ్రామములో 60 ఓట్లకు ఒక కుటుంబ సాధికారిక సభ్యున్ని వచ్చే నాలుగు రోజుల్లో ఏర్పాటు చేసుకోవాలని, ఇది ప్రతి ఒక్కరి కర్తవ్యమని, కష్టపడి పనిచేసే వారిని కెఎస్ఎస్ సభ్యులుగా నియమించాలి అని కోరారు. అనంతరం స్కాన్ చేసి నియోజకవర్గం వ్యాప్తంగా సభ్యత్వ కార్డులు కార్యకర్తలకు పంచాలని పిలుపునిచ్చారు.

రికార్డులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

సమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దు: ఎమ్మెల్యే

ప్రజాశక్తి-గిద్దలూరు

ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శించవద్దని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని గణేష్ నగర్‌లో 1,2,3,4 వార్డు సచివాలయాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల అమలులో ఎటువంటి నిష్పక్షపాతం లేకుండా అర్హులకు లబ్ధి జరిగే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ కమీషనర్ ఐ.శ్రీనివాసులు, తహసీల్దార్ ఆంజనేయరెడ్డి, స్థానిక కౌన్సిలర్ బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శనేషా వలి, పట్టణ నాయకులు బిల్లా రమేష్, పాలుగుళ్ళ చిన్న శ్రీనివాసరెడ్డి, లొక్కు రమేష్, దేమా శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

ప్రభుత్వ ప్రోత్సాహంతో సబ్సిడీ రుణాలు పొందిన మహిళలు సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా రాణించాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కోరారు. మార్కాపురం నియోజకవర్గంలోని మార్కాపురం, తర్లుపాడు, కొనకనమిట్ల, పొదిలి మండలాలకు సంబంధించిన ఎస్సీ లబ్ధిదారులు తొమ్మిది మందికి 'పిఎం అజయ్ ఉన్నతి పథకం' ద్వారా రూ. 50వేల సబ్సిడీ రుణాలకు సంబంధించిన రూ. 13 లక్షల విలువ గల చెక్కును ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఏరియా కో ఆర్డినేటర్ ఒంగోలు సుధాకర్, తర్లుపాడు ఎపిఎం పి రమేష్, మార్కాపురం ఎపిఎం డి.పిచ్చయ్య, కొనకనమిట్ల సిసి సాయిలు, పొదిలి సిసి వెంకటరెడ్డి, నాగభూషణం, టిడిపి మార్కాపురం మండల కన్వీనర్ జవ్వాజి రామాంజులరెడ్డి, తర్లుపాడు మండల టిడిపి కన్వీనర్ చిన్నపరెడ్డి, టిడిపి నాయకులు పి.గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కందుల

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటాం

డీఈవో కిరణ్ కుమార్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పరీక్షా కేంద్రాల్లో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని డీఈవో అత్తోట కిరణ్ కుమార్ తెలిపారు. శనివారం యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రశ్నాపత్రంపై వచ్చిన వార్తలు నిజం కాదన్నారు. పరీక్షలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ సాయంత్రం ఎవెక్స్ మీటింగ్ నిర్వహించి ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుంటున్నట్లు చెప్పారు. 15 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు జిల్లా వ్యాప్తంగా పరీక్షా కేంద్రాలనే తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. అన్నిచోట్ల పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని వివరించారు. ఆయన వెంట డిప్యూటీ డీఈవో శామ్యూల్ జాన్, ఎంఈవో పి.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఈవో కిరణ్ కుమార్

పోటీలను ప్రారంభిస్తున్న ఎస్ఐ అజయ్ బాబు

జిల్లా హాకీ జట్ల ఎంపిక

ప్రజాశక్తి-సంతనూతలపాడు

రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా జూనియర్ హాకీ బాల, బాలికల జట్ల ఎంపిక మండలంలోని మైనంపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగింది. జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎంపిక ప్రక్రియను జిల్లా కార్యదర్శి ఏ సుందరరామిరెడ్డి, పీడీ కె.వనజ, హాకీ అసోసియేషన్ సభ్యులు టి.రవికుమార్, పి.రవి, వై.మాధవరావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అజయ్ బాబు, హెచ్ఎం డివిఎల్ నరసింహారావు, విద్యా కమిటీ చైర్మన్ ఆకుల బ్రహ్మయ్య, డైట్ సీనియర్ లెక్చరర్ ఆర్.శ్రీనివాసరావు, ఒబుల్, పీడీ కె.వనజ, సీహెచ్ వెంకటేశ్వర్లు, జిల్లా హాకీ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ టి.రవికుమార్ పాల్గొన్నారు.

రేపటి నుంచి పశు వైద్య శిబిరాలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

అటవీశాఖ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరాలను ఈనెల 24, 25, 26 తేదీలలో నిర్వహిస్తున్నట్లు గంజివారి పల్లి అటవీశాఖ క్షేత్రాధికారి ఎస్‌వి సుబ్బారావు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ యర్రగొండ పాలెం, గంజివారిపల్లి, నెక్కంటి, విజయపురి సౌత్, పెద్ద దోర్నాల అటవీ శాఖ కార్యాలయాల పరిధిలోని అటవీ లోతట్టు గ్రామాలలో పశువైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అటవీ లోతట్టు గ్రామాల పశుపోషకులు 24, 25, 26 తేదీలలో జరగనున్న పశువైద్య శిబిరాలలో తమ పశువులకు చికిత్సలతో పాటు అవసరమైన వ్యాక్సిన్లు ఉచితంగా వేయించుకోవాలని ఆయన తెలిపారు.

బెల్లం ఊటను ధ్వంసం చేస్తున్న దృశ్యం

బెల్లం ఊట ధ్వంసం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం అటవీ పరిసర ప్రాంతాల్లో దాడులు నిర్వహించి నాటుసారా తయారీకి సిద్ధంగా ఉంచిన బెల్లం ఊటను గుర్తించి ధ్వంసం చేశారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అలాగే మరో చోట 400 లీటర్ల బెల్లం ఊటను గుర్తించి ధ్వంసం చేశారు. పది లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిఐలు సిహెచ్ శ్రీనివాసులు, ఆర్ నరసింహారావు, బాషా, ఎస్సైలు మౌలాలి, శ్రీకాంత్‌రెడ్డితో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-మేదరమెట్ల

గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మేదరమెట్లలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే అద్దంకి డ్రామావారిపాలెంకు చెందిన ఏలూరి ఆదినారాయణ (24) ఒంగోలు నుంచి అద్దంకి వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మేదరమెట్ల ఫైలెన్ వద్ద శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆదినారాయణ అక్కడికక్కడే మృతి చెందాడు. మేదరమెట్ల ఎస్సై మహమ్మద్ రఫీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆదినారాయణ మృతదేహం

జూదరుల అరెస్టు

ప్రజాశక్తి-కంభం

కంభం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో 9 మంది జూదరులు మట్కా ఆడుతుండగా కంభం ఎస్ఐ నరసింహారావు దాడి చేసి అదుపులో తీసుకున్నారు. ఈనెల 21వ తేదీన ప్రజాశక్తి దినపత్రికలో ప్రచురితమైన 'కంభంలో మట్కా జోరు' అనే వార్తకు అధికారులు స్పందించిన పోలీసులు తనఖీలు నిర్వహించారు. నిందితులపై కేసు నమోదు చేశారు. వారిలో కొందరు విలేకరులు ఉన్నట్లు కంభం ఎస్ఐ నరసింహారావు తెలిపారు. కంభం మండలంలో ఎవరైనా మట్కా, ఆన్‌లైన్ గేమ్, జూదం క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ నరసింహారావు తెలిపారు. ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగితే మాకు సమాచారం తెలిపిన యెడల వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ తెలిపారు.

శ్రీదేవికి ఆదిమూలపు సురేష్ నివాళి

ప్రజాశక్తి-టంగుటూరు

జరుగుమల్లి ఉప సర్పంచి దుంపా అనిల్ కుమార్ రెడ్డి మాతృమూర్తి దుంపా శ్రీదేవి పార్థివ దేహానికి పలువురు వైసీపీ నాయకులు శనివారం పూల మాలలు వేసి నివాళులర్పించారు. మాజీ మంత్రి కొండపి నియోజకవర్గ వైసీపీ పిఏసి సభ్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్, డాక్టర్ మాదాసి వెంకయ్య, రాష్ట్ర వైసీపీ నాయకులు బత్తుల అశోక్ కుమార్ రెడ్డి, ఢాకా పిచ్చిరెడ్డి శ్రీదేవి పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి వైసీపీ అధ్యక్షుడు బత్తిన మదన మనోహరు, వైసీపీ నాయకులు పిన్నిక శ్రీనివాసరావు, పైడిపాడు సర్పంచి నాగినేని భాస్కర చౌదరి, జరుగుమల్లి సర్పంచి కసుకుర్తి పున్నారావు, జరుగుమల్లి మాజీ సర్పంచి గడియపూడి హరిబాబు పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

శానిటేషన్‌పై శ్రద్ధ తీసుకోవాలి

ప్రజాశక్తి-సంతనూతలపాడు

గ్రామాల్లో శానిటేషన్ పట్ల గ్రామ పంచాయితీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపీడీవో డి.సురేష్ బాబు అన్నారు. సంతనూతలపాడులోని ఎస్‌డబ్ల్యుపిసి కేంద్రంలో శనివారం చెత్త నుంచి సంపద తయారీపై చీమకుర్తి మండల స్థాయి కార్యదర్శులు, క్లాప్ మిత్రల శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈవోఆర్డీ ఎం.రమణమ్మ అధ్యక్షత వహించగా కార్యదర్శి ఎన్.ప్రతాప్ కుమార్, ఈవోఆర్డీ పి.అజిత, కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

24న ధర్నాను జయప్రదం చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి - చీరాల

ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం పట్టణంలో అర్హులైన పేదలకు 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్ల చొప్పున ఇంటి స్థలాలు మంజూరు చేయాలని సిపిఎం చీరాల ప్రాంతీయ కార్యదర్శి ఎన్.బాబూరావు డిమాండ్ చేశారు. స్థానిక పేరాలలోని సిఐటియు కార్యాలయంలో సిపిఎం నాయకులు ఎం.వసంతరావు, ఎల్. జయరాజు తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించేందుకు సిపిఎం ఆద్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలు పలుసమస్యలను చైతన్య యాత్ర బృందం దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. గతంలో పాలకులు ప్రజలకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తున్నట్లు స్లిప్పులు మాత్రమే ఇచ్చి పట్టాలు ఇవ్వలేదని తెలిపారు. దాదాపుగా రెండు దశాబ్దాలుగా ఇళ్ల స్థలాలు లేక పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఓ వైపు పెరిగిన ధరలు, మరోవైపు రాష్ట్రప్రభుత్వం మోపిన విద్యుత్ భారలు, పిల్లల చదువులకు కట్టాల్సిన ఫీజులతో కుటుంబాలకు గడవక పేదలు అప్పుల పాలవుతున్నట్లు తెలిపారు. పట్టణంలో డ్రైనేజీ, మురుగునీటి పారుదల సమస్యలు అనేక వార్డులలో ఉన్నట్లు తెలిపారు. రేషన్ కార్డులు, హెల్త్ కార్డుల సమస్యలు కూడా తీవ్రంగా ఉన్నట్లు తెలిపారు. దళితవాడల అభివృద్ధికి నిధులు కేటాయిం

రేపల్లెలో మాట్లాడుతున్న సిపిఎం నాయకుడు మణిలాల్

చీరాల మాట్లాడుతున్న సిపిఎం నాయకుడు బాబూరావు

చాలన్నారు. ఉడ్‌నగర్, శంగార పేట,హారీస్ పేట, పేరాల, ధామస్ పేట శ్మశాన వాటికలు నిండిపోయినట్లు తెలిపారు. దీంతో మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించేందుకు అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా తల్లికి వందనం, మహాశక్తి పథకం, నిరుద్యోగ భృతి, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, గ్యాస్ సబ్సిడీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసమే ఈనెల 24న తహాశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ధర్నాలో ప్రజలంరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

రేపల్లె : స్థానిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 24న మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్. మణిలాల్ తెలిపారు. ఈ ధర్నాలో ప్రజలు అర్జీలతో పాల్గొనాలని ఆయన కోరారు. జగనన్న కాలనీలో నివాస సదుపాయాలు కల్పించాలన్నారు. టిడ్కో ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలన్నారు. ఆస్తిపన్ను ఆధారిత పెరిగిన ఇంటి పన్నులు రద్దుచేయాలన్నారు. దోమలు నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. డ్వాక్రా మహిళల సమస్యలు పరిష్కరించాలన్నారు. జననన్న కాలనీలో సుమారు 1000 కుటుంబాలు నివాసం ఉంటున్నప్పటికీ రోడ్లు, మంచినీళ్ళు, వీధిదీపాలు, డ్రైనేజి లాంటి కనీస సదుపాయాలు లేవన్నారు. పై సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ధర్నాలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు కె.రమేష్,డి. అగస్టీన్,యు .రామకష్ణ,కె. ఆశీర్వాదం,కేవీ. లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

పోక్సో చట్టంపై విద్యార్థినులకు అవగాహన

ప్రజాశక్తి - చీరాల

చిన్నారులపై అనేక చోట్ల లైంగిక వేధింపులు నిత్యం జరుగుతున్నట్లు సీనియర్ సివిల్ జడ్జి మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం. సుధ తెలిపారు. లైగింపు వేధింపులకు పాల్పడిన వారిని శిక్షించేందుకు పోక్సో చట్టం ఉన్నట్లు ఆమె తెలిపారు. ఈ చట్టంపై విద్యార్థులు అవగాహన పెంచువాలన్నారు. స్థానిక విఆర్ఎస్ అండ్ వైరల్ కళాశాలలో సుప్రీం కోర్టు ఉత్తర్వుల మేరకు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చైల్డ్ ప్రొటెక్షన్, ఫోక్సో యాక్ట్‌పై అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి, ప్రిన్సిపల్ ఎస్‌కె.రెహనా మాట్లాడారు. విద్యార్థులపై జరుగుతున్న లైంగిక వేధింపులు గూర్చి వివరిస్తూ వాటిని చట్ట ప్రకారం ఎలా ఎదుర్కోవాలి అనే విషయాలపై అవగాహన కల్పించారు. 3 నుంచి 7 సంవత్సరాల వయస్సు పిల్లలపై బయట వ్యక్తులు, రక్తసంబంధీకులు బ్యాడ్ టచ్ చేస్తూ వారిపై కామ చేష్టలకు పాల్పడుతున్న కథనాలు నిత్యం టీవీలు,పత్రికల్లో చూస్తున్నామన్నారు. గుడ్ టచ్ బ్యాట్ టచ్ పై అప్రమత్తంగా ఉండాలన్నారు. పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించేందుకు 2012లో ఫోక్సో చట్టం వచ్చినట్లు తెలిపారు. నేరం

చీరాలలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్డి సుధ

నిరూపణ జరిగితే నిందితులకు 10 నుంచి 20 సంవత్సరాల వరకూ శిక్షలు పడే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు రమేష్, ఒన్ టౌన్ సిఐ శ్రీనివాస్,టూటౌన్ సిఐ భూషణం,పిఎల్‌విఎస్.మతిన్, సాయి కష్ణ, ఇమ్మనియేలు, సుభాని తదితరులు పాల్గొన్నారు.

పర్చూరు : విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలగాలని జూనియర్ సివిల్ జడ్జి పి.శాంతి తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఉప్పుటూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి చదువు పట్ల ఆసక్తి కనబరచాలన్నారు. తెలిపారు. క్రమశిక్షణతో చదవి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో న్యాయవాదులు మేక రవీంద్రనాథ్ రెడ్డి, పూరిమిట్ల జాన్ బాబు, ఎస్ఐ మాల్యాద్రి , పాఠశాల హెచ్ఎం.వసుంధరా దేవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మార్టూరు రూరల్ : చిన్నారులపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న వారిని చట్ట పరంగా శిక్షించేందుకు పోక్సో చట్టం ఉన్నట్లు అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవధికార సంస్థ చైర్మన్ డి.నాగ వెంకటలక్ష్మి తెలిపారు. ఫోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలన్నారు. మార్టూరు సుగాలి తండాలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చైల్డ్ ప్రొటెక్షన్ ఫోక్సో యాక్ట్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. చిన్నారులపై జరుగుతున్న లైంగిక వేధింపులు ఎలా ఎదుర్కోవాలి అనే అంశంపై సిఐ మాదినేని శేషగిరిరావు వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ప్రకాష్, శ్రీను, ఎస్ఐ షేక్ సైదా, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

తాగునీటి కోసం ఇక్కట్లు

ప్రజాశక్తి-కొల్లూరు

తాగునీటి సమస్యతో తాము అల్లాడుతున్నట్లు మండల పరిధిలోని అనంతవరం గ్రామ ఎస్‌సి, ఎస్‌టి కాలనీల ప్రజలు వాపోయారు. ప్రజా చైతన్య యాత్ర బృందం ఎస్‌సి, ఎస్‌టి కాలనీల్లో శనివారం పర్యటిం చింది. ఈ సందర్భంగా కాలనీ వాసులు ప్రజా చైతన్య యాత్ర బృందం ఎదుట తమ సమస్యలను ఏకరువు పెట్టారు. ఈ సందర్భంగా కాలనీల ప్రజలు మాట్లాడుతూ చేతి పంపులు ఏర్పాటు చేసి తాగునీటి సమస్యను పరిష్కరిం చాలన్నారు. ఎస్‌టి కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేసి

స్థానికులతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

మురుగునీటి ఇక్కట్లు తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బాపట్ల జిల్లా కమిటీ సభ్యులు టి.కష్ణమోహన్, మండల కార్యదర్శి వేములపల్లి వెంకట రామయ్య, మండల నాయకులు సుబ్బారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

పి4 సర్వే పై గ్రామసభ

ప్రజాశక్తి- సంతమాగులూరు

పేదరికం లేని సమాజమే లక్ష్యంగా ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో చేపట్టిన పి ఫోర్ సర్వే ప్రక్రియను వేగ వంతం చేయాలని డిఎల్‌డిఒ కె.పద్మావతి తెలిపారు. మండల పరిధిలోని గురిజేపల్లి గ్రామ సచివాల యంలో ఎంపిడిఒ జ్యోతిర్మయి అధ్యక్షతన పి ఫోర్ సర్వేపై శనివారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ పి4 సర్వే వల్ల పేదలకు ఆర్థిక సాధి కారత చేకూరుతుందన్నారు. జీవన ప్రమాణాల్లో అట్టడుగు స్థాయిలో ఉన్న 20 శాతం మందిని గుర్తించి పేదరికాన్ని దూరం చేయడమే పి3 సర్వే లక్ష్యమని ఆమె తెలిపారు. సర్వేలో పేర్కొన్న 27 ప్రశ్నలకు సమాధానాలను సంబంధిత యాప్‌లో నమోదు చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి దమ్ము వెంకటరమణ, ఇఒపిఆర్‌డి శివరాం ప్రసాద్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

బోనగిరి వెంకటేశ్వర్లుకు మంత్రి నివాళి

ప్రజాశక్తి- అద్దంకి

అద్దంకి పట్టణంలోని గరటయ్యకాలనీకి చెందిన ప్రజాశక్తి కోఆర్డినేటర్ బోనగిరి విజయ్ కుమార్ తండ్రి వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్య సమస్యలతో మృతిచెందారు. అందులో భాగంగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శనివారం వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాల వేసి నివాళలర్పిచారు. కుటుంబసభ్యులను పరామర్శించారు. అదేవిధంగా మండల పరిధిలోని కలవకూరు గ్రామానికి చెందిన కటారి నాగేశ్వరరావు ఇటీవలే గుండెకు శస్త్రచికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. అందులో భాగంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ నాగేశ్వరరావును పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోనేటి అనీల్, సందిరెడ్డి రమేష్ సందిరెడ్డి శ్రీనివాసరావు, కరి పరమేష్, పూర్ణచంద్రరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

చీరలు పంపిణీ చేస్తున్న ఘంటా అనీల్ కుమార్

చీరలు పంపిణీ

ప్రజాశక్తి చీరాల

సమాజ సేవలో అందరూ భాగస్వాములు కావాలని తన వంతుగా రోడ్లపై కాగితాలు, సీసాలు ఏరుకొని జీవనం సాగిస్తున్న నిరుపేద తమిళ మహిళలకు పద్మ భాస్కర్ ఫౌండేషన్ ద్వారా చీరలు పంపిణీ చేసినట్లు చైర్మన్ ఘంటా అనిల్ కుమార్ అన్నారు. ఫౌండేషన్ స్థాపించి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా చీరాల రైల్వే స్టేషన్ వెనుక నివసిస్తున్న నిరుపేద తమిళ మహిళలకు శనివారం చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా సమాజ సేవలో భాగంగా దాతల సహకారంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఉగాది పండుగ పురస్కరించుకొని యుస్ఎలో ఉంటున్న యలమంచిలి హరిత,చరిత వారి సహకారంతో మహిళలకు చీరలు అందజేసినట్లు తెలిపారు.

కళ్లద్దాలు పంపిణీ చేస్తున్న క్లబ్ ప్రతినిధులు

కళ్లద్దాలు అందజేత

ప్రజాశక్తి- చీరాల

లయన్స్ క్లబ్ ఆఫ్ పేరాల అంకినీడు వారి ఆధ్వర్యంలో స్థానిక కస్తూరిబా గాంధీ మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్ చదువుతున్న 38 మంది విద్యార్థినులు మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్ చేతుల మీదుగా కళ్ళజోళ్లు పంపిణీ చేశారు. గత నెలలో పాఠశాలలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. అవసరమైన వారికి శనివారం కళ్ల అద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడి శ్రీనివాసన్, సెక్రటరీ నల్లూరి కష్ణ, సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.కష్ణమోహన్‌రావు, పివి. బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ పార్కులో

అభివృద్ధి పనులు ప్రారంభం

పార్కులో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరంలోని 37వ డివిజన్‌లో గల ఎన్టీఆర్ పార్కులో వాకింగ్ ట్రాక్ వెడల్పు, గ్రౌండ్‌లెవల్ పెంచటం, ఇతర అభివృద్ధి పనులను ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు శనివారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ పార్కులో రూ.27 లక్షలతో అభివృద్ధి పనులను చేయనున్నట్లు తెలిపారు. సోమవారం నాటికి పార్కులో పిల్లలు ఆడుకొనేందుకు ఆట వస్తువులు ఏర్పాటుచేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఒంగోలు నగర పాలక సంస్థ కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, 37వ డివిజన్ కార్పొరేటర్ చెన్నుపాటి వేణుగోపాల్, ఎంఇ చంద్రయ్య, డిఇ అనిల్, ఇంచార్జ్ ఏఈ నాగార్జున, వర్క్ కాంట్రాక్టర్, సచివాలయ సిబ్బంది, వాకర్స్ అసోసియేషన్ వారు పాల్గొన్నారు.

వేప చెట్టు నరికివేత

నిందితులను శిక్షించాలని వ్యాపారుల డిమాండ్

వేప చెట్టు నరికేసిన దృశ్యం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు మంగమూరు రోడ్డు మర్రి చెట్టు సమీపంలోని టీ షాపు వద్ద ఉన్న ఓ వేప చెట్టును గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం రాత్రి నరికివేశారు. రాత్రి 11.40 గంటల సమయంలో వారు వేప చెట్టును నరికి వేయటం గమనార్హం. టీ షాపునకు అధిక సంఖ్యలో ప్రజలు రావటంతో కావాలనే వేప చెట్టును నరికివేసినట్లు స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. వేప చెట్టును నరికివేసిన గుర్తు తెలియని వ్యక్తులను శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. స్థానిక ప్రజలు, వ్యాపారులు కలిసి ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

నేడు 'భారత రాజ్యాంగం'పై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

భారత రాజ్యాంగం- కనీస అవగాహన అంశంపై ఆదివారం నాడు ఆచార్య రంగా భవన్ లో సదస్సు నిర్వహించనున్నట్లు ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరు రంగారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటలకు నిర్వహించనున్న ఈ సదస్సుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజ్యాంగ పరిరక్షణ హక్కుల వేదిక కన్వీనర్ మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, మాజీ ఐఏఎస్ బండ్ల శ్రీనివాస్ తదితరులు హాజరవుతారని ప్రజాస్వామ్యవాదులు, అభ్యుదయవాదులు ఈ సదస్సు కు హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

వెయిట్ లిఫ్టింగ్ పోటీల విజేతకు వీసీ ప్రశంస

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ఆల్ ఇండియా వెయిట్ లిఫ్టింగ్ విజేత ఎన్ మహేష్ ను ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ అభినందించారు. పశ్చిమ ప్రకాశం మారుమూల సి.ఎస్.పురం బెల్లంకొండ డిగ్రీ కళాశాల విద్యార్థి ఎన్ మహేష్ ఇటీవల పంజాబ్ లో జరిగిన ఆల్ ఇండియా వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో అఖిల భారత స్థాయిలో రెండో స్థానంలో నిలిచి వెండి పతకాన్ని కైవసం చేసుకున్న విషయం తెలిసిందే.ఆ కళాశాలలో చదువుతున్న ఎన్.మహేష్ ఒంగోలు లోని ఆంధ్ర కేసరి యూనివర్సిటీ తరుపున ఈ పోటీలలో పాల్గొన్నారు. దేశ స్థాయిలో 73 కిలోల విభాగంలో జరిగిన వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో రన్నర్స్ గా నిలిచి వెండి పతకాన్ని అందుకున్న మహేష్‌కు ఆంధ్రకేసరి యూనివర్సిటీ తరుపున వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరి బాబు రూ.20 వేల పారితోషికాన్ని శనివారం నాడు చెక్కు రూపంలో అందజేశారు. దీంతోపాటు తమ కళాశాలకు దేశ స్థాయిలో మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకొని వచ్చిన మహేష్‌కు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసరావు రూ.10 వేల పారితోషికాన్ని అందజేశారు.

హైడ్రోకార్బన్ అన్వేషణ ప్రాజెక్టులపై మాగుంట ప్రశ్న

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

గత ఐదేళ్లలో దేశం, ఆంధ్రప్రదేశ్‌లో హైడ్రోకార్బన్ అన్వేషణ ప్రాజెక్టులు, కేటాయించిన, వాడిన నిధులపై ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ సహాయక మంత్రి సురేష్ గోపి సమాధానమిస్తూ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు ప్రభుత్వ కాంట్రాక్టు ఒప్పందంతో హైడ్రోకార్బన్ అన్వేషణ ప్రాజెక్టులను అమలు చేస్తాయన్నారు. ఇందుకు ప్రభుత్వం ఏమీ ఖర్చు చేయదని, కాంట్రాక్టర్లు సొంత రిస్క్‌తో ఈ ప్రాజెక్టులు చేపడతారన్నారు.

వైభవంగా శ్రీనివాస కల్యాణ మహోత్సవం

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలో శనివారం రాత్రి ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. రైల్వే రోడ్ లోని జరిగిన ఈ కళ్యాణ మహోత్సవానికి అఖిల భారత శ్రీ వాసవి పెనుగొండ ట్రస్ట్ పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి ప్రజ్ఞానంద సరస్వతి హాజరయ్యి.. కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి పెద్ద ఎత్తున ఆర్యవైశ్య సంఘాల నాయకులు ఆర్యవైశ్యులు హాజరయ్యారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వాసవి క్లబ్ నాయకులతో పాటు ఆర్యవైశ్య నాయకులు కొత్తూరు శ్రీ రంగనాయకులు అచ్యుత చెంచు సుబ్బారావు కులపర్తి వెంకట సుబ్బారావు పేర్ల యోగానంద్ కణమర్లపూడి వెంకటేశ్వర్లు కోట రామ బయి తా శ్రీనివాసులు వాసవి క్లబ్ నాయకులు జెమిలి సుబ్రమణ్యం తదితరులు హాజరయ్యారు.

మహిళల ఆర్థిక స్వావలంబనకు కృషి

మంత్రి స్వామి

ప్రజాశక్తి-టంగుటూరు

మహిళల ఆర్థిక స్వావలంబనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలాశ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం నాడు ప్రకాశం జిల్లా తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో జిల్లాలోని స్వయం సహాయక బృందాల సభ్యులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీతో కూడిన ఉన్నతి వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు మా ప్రభుత్వం కృషి చేస్తోంది. స్వయం సహాయక బందాల సభ్యులకు బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా త్వరలో స్వయం ఉపాధికి రుణాలు ఇవ్వబోతున్నామన్నారు. మహిళలకు 50 శాతం సబ్సిడీతో ఈ-ఆటోలు ఇస్తున్నామని, ఈ ఆటోలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వీటితో పాటు ట్రాక్టర్లు కూడా ఇస్తామన్నారు. గ్రామాలలో పాడిపరిశ్రమను పెంచేందుకు సబ్సిడీకి పాడి ఆవులు, గేదెలు ఇస్తున్నామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సాంఘిక సంక్షేమ వసతిగృహాలు, గురుకులాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చి విద్యార్థులకు నాణ్యమైన భోజనం, వసతి కల్పిస్తున్నామన్నారు. హాస్టల్ విద్యార్థులకు బట్టల సబ్బులు, స్నానపు సబ్బులు, షాంపులు, పౌడర్, దువ్వెన కలిగిన కిట్లు ఇవ్వబోతున్నామని చెప్పారు. హాస్టళ్లల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి టాయిలెట్లు శుభ్రంగా ఉంచని హాస్టల్ వార్డెన్లకు ఫైన్లు వేశామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన పది నెలల్లోనే జిల్లాలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. కొండపి నియోజకవర్గంలోనే రూ. 25 వేల కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేశామని చెప్పారు. రోడ్డు లేని గ్రామాలలో రోడ్లు వేస్తున్నామన్నారు. ఎస్సీ కాలనీలో సిసి రోడ్ల పాటు విద్యుత్ స్తంభాలు లైట్లు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి చెప్పారు.

ఆసుపత్రుల్లో మౌలిక వసతులు కల్పించండి

- గర్భిణీలకు చెకప్‌లు నిర్వహించాలి
- వైద్యాధికారులకు వైద్య, ఆరోగ్యశాఖ ఏడీ డాక్టర్ అనిల్‌కుమార్ ఆదేశం

మాట్లాడుతున్న ఏడీ అనిల్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక వసతులు కల్పించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు డాక్టర్ అనీల్ కుమార్ ఆదేశించారు. స్థానిక డిఎం,హెచ్ఒ ఛాంబర్‌లో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ అదనపు సంచాలకులు డాక్టర్ అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో మాతాశిశు సంరక్షణ సేవలపై డిఎంహెచ్ఒ, ప్రోగ్రామ్ అధికారులు, సీనియర్ వైద్యాధికారులతో శని వారం సమీక్ష నిర్వహించారు. సమావేశంలో గర్భిణీల నమోదు, పూర్తి వ్యాధి నిరోధక టీకాలు ఉత్తమ వయస్సు ప్రసవాలపై సమీక్ష నిర్వహించారు. డాక్టర్ అనీల్‌కుమార్ మాట్లాడుతూ గర్భిణీలకు నాలుగు చెకప్స్ నిర్వహించాలని, సాధారణ, కష్టతర కాన్పులకు అవసరమైన మౌలిక వసతులు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రముల పరిధిలో నమోదైన గర్భిణీలకు ప్రణాళిక ప్రకారం అన్ని వైద్యసేవలు సకాలంలో అందించి వివరాలను ఎంసిపి కార్డు, ఆర్‌సిహెచ్ రిజిస్టర్, హెచ్ఎంఐఎస్ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. నమోదైన వారిలో ప్రమాదకర గర్భిణీలను గుర్తించి బర్త్ ప్లాన్ తయారు చేయాలని సూచించారు. ప్రమాదకర గర్భిణీల వివరాలను సేఫ్ డెలివరీ క్యాలెండర్‌లో నమోదు చేసి వారి యోగ క్షేమాలను పర్యవేక్షించే బాధ్యతను ఆరోగ్య పర్యవేక్షకులకు అప్పగించి ప్రతి రోజు సమీక్షించాలని ఆదేశించారు. ఎన్‌సిడి 3.0 ప్రకారం ప్రకారం అన్ని గృహాలలో 18 సంవత్సరాలు పైబడిన వారిని సర్వే చేసి క్యాన్సర్ పరీక్షలు నిర్వహించి అర్హులైన వారిని ఒంగోలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన క్యాన్సర్ సెంటర్‌కు పరీక్షల కోసం పంపాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ పి. పద్మజ డిపిఎంఒ డాక్టర్ సౌజన్య, డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ శ్రావణ్, డాక్టర్ సుజన, డాక్టర్ హేమంత్ పాల్గొన్నారు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమిద్దాం

డివైఎఫ్ఐ పిలుపు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

కొవ్వొత్తులతో యువకుల ప్రదర్శన

భగత్‌సింగ్ స్ఫూర్తి యువతకు మార్గదర్శకం కావాలని, ఆ స్ఫూర్తితో సమాజ అభివృద్ధికి ఉద్యమించాలని డివైఎఫ్ఐ పిలుపునిచ్చింది. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ వర్ధంతి పురస్కరించుకొని శనివారం రాత్రి నగరంలో మంగమూరు రోడ్డు, బైపాస్ సిగ్నల్ జంక్షన్ వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. డైఫీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగర కార్యదర్శి వై.దానియేలు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా కార్యదర్శి కెవిఫ్.బాబు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలను తృణప్రాయంగా వదిలిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ వర్ధంతిని పురస్కరించుకుని, మాదకద్రవ్యాలను, అత్యాచారాలను అరికడదాం -యువత భవిష్యత్తుని కాపాడుకుందాం అనే నినాదంతో నగరంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నగర కమిటీ సభ్యులు పి.రాంబాబు, టీ నవీన్, టీ.దాసు, సురేష్, సిఐటియు నాయకులు ఎస్ డి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

బెట్టింగ్ పెనుభూతం లాంటిది..

- బెట్టింగ్‌లకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటాం..
- ఎస్పీ తుషార్ డూడి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఎస్పీ తుషార్ డూడి

యువత బెట్టింగ్ లకు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. బెట్టింగ్ వలన కలిగే అనర్ధాల గురించి జిల్లా ప్రజలకు, యువతకు అవగాహన కలిగించేందుకు జిల్లా ఎస్పీ శనివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మార్చి 22 నుండి ఐపిఎల్ మ్యాచ్‌లు మొదలవుతున్నాయన్నారు. వీటిని అదునుగా చేసుకొని కొందరు స్వార్థపరులు, చెడు నడత కలిగిన వ్యక్తులు క్రికెట్ బెట్టింగ్ లకు తెరలేపే అవకాశం ఉందన్నారు. బెట్టింగ్ లకు బలి అవుతున్నవారిలో ఎక్కువ శాతం యువతే ఉంటున్నారన్నారు. సులభంగా అధిక నగదును అర్జించవచ్చునని యువతకు ఆశ చూపుతూ బెట్టింగ్ ఊబిలో దించుతారన్నారు. ఒక్కసారి బెట్టింగ్ లకు అలవాటు పడితే వాటి నుండి బయటకు రావడం కష్టతరం అవుతుందన్నారు. బెట్టింగ్ లో ఒకసారి ఆదాయం వచ్చినా పలుమార్లు నష్ట పోవడం జరుగుతుందన్నారు. ఆ నష్టాలను భర్తీ చేసుకోవడానికి, చేసిన అప్పులను తీర్చడానికి యువత దొంగతనాలకు, ఇతర నేరాలకు పాల్పడుతూ తమ భవిష్యత్తుని అంధకారం చేసుకుంటున్నారన్నారు. బెట్టింగ్ అనేది పెనుభూతం లాంటిదని, ఆశ చూపి అధ:పాతాళానికి నెట్టేస్తుందని యువత దానికి బలికాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. క్రికెట్ మ్యాచ్ లను వినోదం కోసం మాత్రమే చూడాలని, బెట్టింగులు వైపు మొగ్గు చూపకూడదన్నారు. యువత, విద్యార్థులు బెట్టింగ్ జోలికి వెళ్లకుండా చదువుపై, తమ ఉజ్వల భవిష్యత్తు పై దృష్టి సారించాలన్నారు. తమ తల్లిదండ్రుల ఆశయాల సాధన కోసం ఉన్నతంగా జీవించాలన్నారు. తల్లి దండ్రులు తమ పిల్లలను గమనిస్తూ ఉండాలన్నారు. బెట్టింగులకు పాల్పడు తున్నట్లయితే వారికి నచ్చచెప్పి ఆ ఊబిలో నుండి బయటకు తీసుకురావాలన్నారు. గతంలో బెట్టింగ్ లకు పాల్పడిన వారిపై, అనుమానితుల పై నిఘా ఉంచామన్నారు. జిల్లాలో ఎవరైనా బెట్టింగులను నిర్వహించినా, అమాయకులను, యువతను బెట్టింగ్ అను ఊబిలోకి లాగాలని ప్రయత్నించినా ఉపేక్షించబోమని, నిర్వాహకులను గుర్తించి వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడైనా క్రికెట్ బెట్టింగ్ లు జరుగుతున్నట్లు తెలిస్తే డయల్ 112, 100కు లేదా సంబంధిత పోలీస్ అధికారులకు కాల్ చేసి సమాచారం అందించాలని, సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని జిల్లా ఎస్పీ తెలిపారు.

అభివృద్ధి పనులపై ఇఓతో చర్చిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి

ప్రజాశక్తి - సిఎస్ పురం

మండలంలోని మిట్టపాలెం నారాయణస్వామి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తెలిపారు. తన కార్యాలయంలో నారాయణస్వామి దేవస్థానం అభివృద్ధిపై ఆలయ కార్యనిర్వాహణ అధికారి గిరిరాజు నరసింహ బాబుతో చర్చించి సూచనలు చేశారు. ఆలయంలో మహా ప్రాకార నిర్మాణం, నూతన ఆర్చి నిర్మాణం తయారు చేసిన అంచనాలను ఆయన పరిశీలించారు. త్వరితగతిన ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు పేర్కొన్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు.

వరిలో తెగుళ్లను పరిశీలిస్తున్న ఎఓ సంపత్‌కుమార్

వరిలో తెగుళ్ల నివారణ చర్యలు

ప్రజాశక్తి - సిఎస్ పురం

రైతులు పంట పొలాలలో సస్యరక్షణ చర్యలు చేపట్టే ముందు పురుగు శించిన స్థాయి బట్టి సస్యరక్షణ చర్యలు చేపడితే పురుగు మందుల వాడకం తగ్గి తదనగుణంగా సాగు ఖర్చు తగ్గడంతో పాటు నికర ఆదాయం0పెరిగి పర్యావరణానికి హాని ఉండదని వ్యవసాయ బి సంపత్‌కుమార్ తెలిపారు. మండలంలోని దర్శిగుంటపేట, రేగులచిలక గ్రామాల్లో సాగు చేసిన మినుము, వరి పంటలను పరిశీలించారు. ప్రస్తుతం వరి పంట పొట్ట దశ నుండి ఈనె దశ వరకు ఉందని తెలిపారు. వరి పంటలో కాండం తొలుచు పురుగును గమనించినట్లు తెలిపారు. కాండం తొలిచే తల్లి పురుగు ఆకులపైన గుడ్ల సముదాయంను పెట్టి పైన పసుపు రంగు ఊసు వల్లే కప్పబడి ఉండునని, గుడ్ల నుండి వచ్చిన పురుగులు కాండంలోనికి ప్రవేశించి గుజ్జును తినడం వలన మువ్వ ఎండిపోయి సులువుగా ఊడి వస్తుందని తెలిపారు. పూత దశలో తెల్ల కంకులు వస్తాయని, కాండం దొలిచే పురుగు ఆర్థిక సహనస్థాయి ఐదు శాతం చచ్చిన మువ్వలు లేదా ఒక చదరపు మీటరుకు ఒక తల్లి పురుగు లేదా ఒక గుడ్ల సముదాయంను గుర్తించిన వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి శ్రీనివాసులు, విఎఎ వి చిరంజీవిరెడ్డి, ఎం వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

దాడిలో హోంగార్డుకు గాయాలు

ప్రజాశక్తి - పొదిలి

పట్టణంలోని తూర్పుపాలెంలో జిందావలి అనే వ్యక్తి డబ్బు కోసం తన తల్లి, దండ్రులను విచక్షణారహితంగా కత్తి, ఇటుకలతో కొడుతూ దాడి చేస్తుంటే అడ్డుకో పోయిన బాజీ అనే హెూంగార్డుకు తీవ్ర గాయాలు అయ్యాయి. తలకు బలమైన గాయాలై రక్తస్రావం కావడంతో బాజిని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోవడంతో ముద్దాయి జిందావలి తప్పించుకుని పారిపోయినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. బాఈ కనిగిరిలో హెూంగార్డుగా పనిచేస్తున్నారు.

వైద్యశాల్లో చికిత్స పొందుతున్న హెూంగార్డు బాజి

ఓడిన చోటే గెలిచి చూపిస్తా : డాక్టర్ లక్ష్మి

ప్రజాశక్తి-దర్శి

రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ను ఆదర్శంగా తీసుకొని ఓడిన చోటే పట్టుదలతో పనిచేసి మళ్లీ గెలిచి చూపిస్తానని తెలుగుదేశం ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. తెలుగుదేశం, జనసేన ప్రభలపై ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నాయకత్వాన, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని అన్నారు. నారా లోకేష్ పరిశ్రమలు తీసుకురావడానికి ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. దర్శిని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. దర్శిలో దొనకొండ పారిశ్రామి కేంద్రంగా తీర్చిదిద్దుతామని అన్నారు. డ్రైవింగ్ స్కూల్‌కు నిదులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తామన్నారు. దర్శిలో ఇంటింటి కోలాయి ఏర్పాటు చేసి త్రాగునీరు అందిస్తామన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెన్షన్లు రూ.4వేలు చేసామని, మహిళలకు ఉచిత సిలిండర్లు ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో సంపద సృష్టించి అన్ని విధాల అభివృద్ధి జరుగుతుందని భరోసా ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందన్నారు. తెలుగుదేశం ఆధ్వర్యంలో యాదవులు ఏర్పాటు చేసిన పాటకచేరిలో కూడా మాట్లాడారు. కార్యక్రమంలో డాక్టర్ కడియాల లలిత సాగర్, చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దారం సుబ్బారావు, యాదగిరి వాసు, స్టీవెన్, పుల్లలచెరువు చిన్న పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ లక్ష్మి, లలిత సాగర్, పాపారావు

ఆర్‌డబ్ల్యుఎస్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-దర్శి

ఆర్‌డబ్ల్యుఎస్ స్కీంలో పని చేస్తున్న కాంటాక్ట్ ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు మంజూరు చేయాలని కోరుతూ సవటపాలెం రోడ్డులో ఎన్ఎపి త్రాగునీటి ట్యాంకు వద్ద ఎఐటియుసి ఆధ్వర్యంలో శనివారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఎఐటియుసి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కోటంశెట్టి హనుమంతరావు మాట్లాడుతూ గత 20ఏళ్ల నుండి ఆర్‌డబ్ల్యుఎస్ స్కీంలో పని చేస్తున్నామని, చాలీచాలని వేతనాలతో జీవిస్తున్నామని తెలిపారు. సమ్మర్ స్టోరేజ్ టాంక్యూ కింద పని చేస్తున్న 35మంది ఆర్‌డబ్ల్యుఎస్ కార్మికులు శనివారం 56 గ్రామ ప్రాంతాలకు నీటి సౌకర్యం నిలుపుదల చేశారన్నారు. ఏఐటియుసి ఉపాధ్యక్షుడు జూపల్లి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఆర్‌డబ్ల్యుఎస్‌లో పని చేస్తున్న ఉద్యోగ, కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. ఇఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారం కొరకు ఉద్యోగ కార్మికుల దర్నా జరుగుతున్న సమయంలో జెఇ హనుమాన్ ధర్నా శిబిరం వద్దకు వచ్చి మొబైల్ ఫోన్ ద్వారా తెలుగుదేశం యువ నాయకుడు డాక్టర్ కడియాల లలిత సాగర్, ఎస్ఇ దృష్టికి తీసుకువెళ్లి నెలాఖరు లోపు మంజూరు చేపిస్తానని లలిత సాగర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఉద్యోగ, కార్మికుల కోసం పని చేస్తున్న తెలుగుదేశం ఇన్‌చార్జి డాక్టర్ లక్ష్మి కి అభినందనలు తెలిపారు. పరిష్కారం కొరకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారం అందించాలని అన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఉద్యోగ, కార్మికులకు ఎప్పుడు అండగా ఉంటామని తెలిపారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఉద్యోగ, కార్మికులకు అండగా ఉంటు సమస్యల పరిష్కారం కోసం తీవ్రంగా కృషి చేస్తున్న తెలుగుదేశం ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, కడియాల లలిత సాగర్‌లకు ఏఐటియుపి నాయకులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సింగరకొండ శ్రీను, విజయ్, బాబు పాల్గొన్నారు.

ఎఇ హనుమాన్‌బాబుతో మాట్లాడుతున్న నాయకులు

ఉత్సాహంగా ఎడ్ల బండలాగుడు పోటీలు

ఉత్కంఠ బరితంగా బండను లాగుతున్న ఎడ్లుజత

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండలంలోని గార్లదిన్నె పంచాయతీ శ్రీ వెలుగొండ వెంకటేశ్వరస్వామి సన్నిధిలో బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఉమ్మడి రాష్ట్రాల ఎడ్ల పందాలు ఉత్సాహభరితంగా 2వ రోజు కొనసాగుతున్నాయి. శుక్రవారం ఆరు పండ్ల సైజు ఎడ్లు, శనివారం న్యూ కేటగిరి ఎడ్ల సైజు పోటీల్లో పాల్గొన్నాయి. శనివారం న్యూ కేటగిరి సంబంధించి 11 ఎడ్ల జతలు పాల్గొన్నాయి. వివిధ ప్రాంతాల నుండి ఎండను సైతం లెక్కచేయకుండా ప్రజలు భారీగా తరలి వచ్చారు. ప్రాంగణం చుట్టూనే కాకుండా సమీపంలోని కొండను ఎక్కి పోటీలు తిలకించడం ఆశ్చర్యంగా ఉంది.

వైభవంగా శ్రీ వెలుగొండ వెంకటేశ్వర స్వామి తిరుణాల

మండలంలోని పంచాయతీలో శ్రీ వెలుగొండ వెంకటేశ్వరస్వామి సన్నిధిలో కొలువై ఉన్న స్వామిని దర్శించుకునేందుకు భక్తులు క్యూ లైన్‌లో బారులు తీరారు. భక్తుల గోవిందా నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. సామాజిక అన్నదాన సత్రాలలో భక్తులకు ఉచితంగా అన్నదానాలు ఏర్పాటు చేశారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి వీధుల చెన్నకేశవరెడ్డి, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కొండూరు కాశిరెడ్డి ఏర్పాట్లు పర్యవేక్షించారు. దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో పొదిలి సిఐ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్ఐలు, ఏఎస్ఐలు, పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. భక్తులకు ఉచితంగా రెండు ట్యాంకర్ల ద్వారా మంచినీటిని టిడిపి నాయకులు జవాజి భాషాపతి నాయుడు సరఫరా చేశారు. సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు ఎస్పీ బాలయ్య, ఆర్ సురేఖ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి రోగులను పరీక్షించి మందులను అందజేశారు.

తిరునాళ్లలో రెండు విద్యుత్ ప్రభలు

వెంకటేశ్వరస్వామి తిరుణాల సందర్భంగా శనివారం రాత్రికి టిడిపి, వైసిపి ఆధ్వర్యంలో రెండు విద్యుత్ ప్రభలను ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. ప్రభలపై పాట కచేరీలు ఏర్పాటు చేశారు. అన్ని సామాజిక అన్నదాన సత్రాలలో భక్తుల సౌకర్యార్థం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఆదివారం ఉదయం పురవీధుల్లో రథోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ ఇఒ ఈదుల చెన్నకేశవరెడ్డి, చైర్మన్ కుందూరు కాశిరెడ్డి తెలిపారు.

ఎడ్ల పందాలను తిలకిస్తున్న ప్రజలు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

2029లో జగనే ముఖ్యమంత్రి : బూచేపల్లి

ప్రజాశక్తి-దర్శి

2029లో జరిగే ఎన్నికల్లో ఈ రాష్ట్రానికి జగనే ముఖ్యమంత్రి అవుతారని వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎంఎల్ఎ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. సువర్చల సమేత శ్రీ ప్రసన్నాంజనేయస్వామి తిరుణాల సందర్భంగా వైసిపి అభిమానులు ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభపై ఆయన మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2014, 2024లో కూటమితో జతకట్టి ఎన్నో అబద్ధాలు చెప్పి అధికారం చేపట్టారని అన్నారు. కానీ తమ నాయకుడు జగన్మోహన్‌రెడ్డి మాట తప్పని, మడమ తిప్పని, అబద్ధాలు చెప్పలేకనే అధికారం కోల్పోయామని అన్నారు. వాళ్ళు చెప్పిన హామీ ఏ ఒక్కటి నెరవేర్చలేదని విమర్శించారు. ఈ సందర్భంగా అభిమానులు పెద్దఎత్తున ఫ్లెక్సీలతో నినాదాలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ఆర్కెస్ట్రా పాట కచేరి అందర్నీ అలరించింది. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డి, వైసిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్టిఫికేట్లు పొందిన యుకెజీ విద్యార్థులతో యాజమాన్యం

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి - దొనకొండ

స్థానిక సెయింట్ అంథోనీస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో యుకెజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఎంఈఒలు సాంబశివరావు, షేక్ అమీర్, నెల్లూరు ఆర్సీఎం సంస్థల డయాసీస్ ఛాన్సలర్ రెవరండ్ ఫాదర్ పి జోసఫ్ యుకెజీ విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతస్థాయికి చేరుకోవాలంటే చిన్నతనం నుండే క్రమశిక్షణ, అంకితభావం, పట్టుదల అలవర్చుకోవాలని అన్నారు. విద్యార్థులను చిన్నతనం నుండే ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యంను అభినందించారు. విద్యార్థులకు నిర్వహించిన వివిద రకాల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రెవరండ్ ఫాదర్ జి థామస్, హెచ్ఎం సిస్టర్ అరుణ పవిత్ర, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధిలో 'గొట్టిపాటి' చెరగని ముద్ర

ప్రజాశక్తి-దర్శి

సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన తమ తాతయ్య గొట్టిపాటి హనుమంతరావు ఎల్ఎంబి బ్యాంకు చైర్మన్‌గా, సంతమాగులూరు సమితి అధ్యక్షునిగా, ప్రకాశం జిల్లా పరిషత్ చైర్మన్‌గా, మార్టూరు శాసన సభ్యునిగా ప్రస్థానం సాగించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రివర్గం లో పౌర సరఫరాల శాఖామాత్యునిగా పని చేసిన మచ్చ లేని, నిస్వార్థ రాజకీయ నాయకునిగా ప్రత్యేక గుర్తింపు తె చ్చుకున్న గొట్టిపాటి హనుమంతరావు 28వ వర్ధంతి సంద ర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ ఘన నివాళిఅర్పి స్తున్నట్లు టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

గొట్టిపాటి హనుమంతరావుకు ఘన నివాళి

ప్రజాశక్తి- అద్దంకి

కీర్తిశేషులు, మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంతరావు వర్ధంతి శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమంతరావు చిత్ర పటానికి మంత్రి గొట్టిపాటి రవికుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 40 వికలాంగులకు మూడు చక్రాల స్కూటీలు అందజేశారు. ఎస్ఆర్ఆర్, అసిస్ట్ ఇండియా సంస్థల సహకారంతో ఈ స్కూటీలకు అందజేశారు. అనంతరం 17 మంది లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సిఎం సహాయ నిధి చెక్కులు పేదలకు వరమని తెలిపారు. నియోజక వర్గంలోని కమ్యూనిటీ హాళ్లను వేగవంతంగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ప్రజావేదిక నిర్వహించిన ప్రజల నుంచి మంత్రి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

యద్దనపూడి : కీర్తిశేషులు, మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంతరావు వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యద్దనపూడిలోని గొట్టిపాటి హనుమంతరావు

యద్దనపూడిలో నివాళులర్పిస్తున్న మంత్రి గొట్టిపాటి

సమాధి వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామ ప్రధాన కూడలిలోనున్న గొట్టిపాటి హనుమంతరావు, మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు, మాజీ ఎమ్మెల్యే గొట్టిపాటి నరసయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యుత్ సబ్ స్టేషన్లలో పనిచేస్తున్న షిఫ్ట్ ఆపరేటర్లు తమకు గత మే నెల నుంచి జీతాలు రాలేదని, వెంటనే ఇప్పించాలని కోరుతూ మంత్రి రవికుమార్ అర్జీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గొట్టిపాటి రాంబాబు, ఖనిజాభివృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్ నర్రా శేషగిరిరావు, టిడిపి దర్శి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ లక్ష్మి, యువనాయకుడు గొట్టిపాటి భరత్, గొట్టిపాటి కిషోర్ కుమారుడు బాబీ, యద్దనపూడి నాయకులు ఆర్. సీతయ్య, రంగయ్య చౌదరి, యద్దనపూడి సర్పంచి రేణుకా బాలకోటేశ్వరరావు,గన్నవరం ఎంపిటిసి సతీష్, వింజనంపాడు ఉప సర్పంచి రంగారావు,దొడ్డా భద్రయ్య, దొడ్డా అప్పారావు, వెంకటేష్, సుధీర్, నాగరాజు,గ్రామ మాజీ ఉపసర్పంచి శ్రీరామమూర్తి, యావల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

సంతమాగులూరు : మండల పరిధిలోని పుట్టావారి పాలెం అడ్డ రోడ్డు జంక్షన్ వద్ద కీర్తిశేషులు, మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంతరావు వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హనుమంతరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో తేలప్రోలు రమేష్, చేవూరి వాసు రెడ్డి, అట్లా పెద్ద వెంకటరెడ్డి, మాజీ ఎంపిపి సన్నెబోయిన ఏడుకొండలు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు సన్నెబోయిన గురు యాదవ్, పసుపులేటి కోటేశ్వరరావు, వసంత వేణుబాబు, మాదాల సుబ్బారావు, కామాను శ్రీనివాసరావు, గాడిపర్తి వెంకట్రావు, కొనికి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు ఉన్నారు.

29 నుంచి ఎడ్ల పోటీలు

ప్రజాశక్తి-వేమూరు

తెనాలి మార్కెట్ యార్డులో ఆలపాటి శివరామకృష్ణయ్య మెమోరియల్ ట్రస్టు సహకారంతో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఈ నెల 29 నుంచి ఏప్రిల్ 4 వరకూ రాష్ట్రస్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఎడ్లపోటీలకు సంబంధించిన ఏర్పాట్లను వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి ఎడ్ల బల ప్రదర్శన నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఈ సంద్భంగా వ్యవసాయం ,సాంకేతిక పని ముట్లు, హార్టికల్చర్ దుకాణాలు, మెడిసిన్ మొక్కలు, పశు ప్రదర్శన, ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలకు సుమారు 100 జతల ఎడ్లు వచ్చే అవకాశం ఉందన్నారు. చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు ఎడ్ల బలప్రదర్శన పోటీలను తిలకించాలని ఆయన కోరారు.

టిడిపి నాయకుల సమావేశం

ప్రజాశక్తి- వేమూరు

వేమూరు నియోజకవర్గ స్థాయి టిడిపి ముఖ్య నాయకులు విస్తతస్థాయి సమావేశం స్థానిక కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు , వేమూరు నియోజకవర్గ పరిశీలకులు వంగ సాంబిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనంద్ బాబు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రతిష్టాత్మక నిర్వహించిన పార్టీ సభ్యత్వ నమోదు విజయవంతమైనట్లు తెలిపారు. 55,000 మంది సభ్యుత్వం తీసుకున్నట్లు తెలిపారు. ప్రతి 60 మంది ఓటర్లకు ఇద్దరు కుటుంబ సాధికారక సారధులను నియమించుకోవాలన్నారు. ఈనెల 29న టిడిపి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వేమూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రుణాలు అందజేస్తున్న మంత్రి గొట్టిపాటి

సబ్సిడీ రుణాలు అందజేత

ప్రజాశక్తి-అద్దంకి

అద్దంకి నియోజక వర్గ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన 13 స్వయం సహాయక సంఘాల్లోని ఎసి మహిళలకు ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా సబ్సిడీపై రుణాలు శనివారం అందజేశారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చేతుల మీదుగా లబ్ధిదారులకు రూ.17.50 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఏరియా కోఆర్డినేటర్ కె. రవికుమార్, ఎపిఎం ఫణి బాబు, ఐదు మండలాల సిసిలు, ఎపిఎంలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి- వేమూరు

వేమూరు రెవెన్యూ కార్యాలయం వద్ద తహశీల్దారు సుశీల, గంగోత్రి మినరల్ వాటర్ ప్లాంట్ సంయుక్త సహకారంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని తహశీల్దారు సుశీల ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా వివిధ పనులపై ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలు, వైద్యశాలకు వచ్చే రోగుల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వేమూరు నుంచి తెనాలి వైపు వెళ్లే ప్రయాణికులకు కూడా చలివేంద్రం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాముల అనీల్, తహశీల్దారు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కళ్లద్దాలు పంపిణీ

ప్రజాశక్తి - బాపట్ల

వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేస్తున్నట్లు బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ తెలిపారు. ఇటీవల వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి సహకారంతో నిర్వహించి ఉచిత కంటి వైద్యశిబిరంలో ఆపరేషన్లు చేయించుకున్నవారికి శనివారం ఉచితంగా కంటి అద్దాలు అందజేశారు. ఎమ్మెల్యే నరేంద్ర వర్మ చేతుల మీదుగా ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శంకర కంటి ఆసుపత్రి వైద్యులు, టిడిపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

పంట నీటి కుంటల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి -భట్టిప్రోలు

వర్షాకాలంలో నీటిని ఒడిసిపెట్టి పంటలకు వినియోగించుకోవడం ద్వారా అధిక దిగుబడులు సాధించేందుకు భూగర్భ జలాల రక్షణకు నీటి కుంటల నిర్మాణం దోహదపడుతుందని ఎంపిపి డి.వి.లలిత కుమారి తెలిపారు.ప్రపంచ నీటి దినోత్సవం పురస్కరించుకొని భట్టిప్రోలు గ్రామపంచాయతీ పరిధిలో దేవాదాయ భూముల్లో పంట కుంటల నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ రైతులకు ఏటా ఆదాయం వచ్చేలా పంట సంజీవని – నీటి కుంటల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎస్. వెంకట రమణ, జడ్‌పిటిసి టి. ఉదయభాస్కరి, గ్రామ సర్పంచి ధారా రవికిరణ్మయి, , ఎపిఒ శివపార్వతి పాల్గొన్నారు.

పర్చూరు : పంట నీటి కుంటలు రైతులను నీటి ఎద్దడి

నీటి కుంట శంకుస్థాపనలో అధికారులు(పర్చూరు)

నుంచి కాపాడతాయని డ్వామా పీడీ విజయలక్ష్మి తెలిపారు. మండల పరిధిలోని ఉప్పుటూరు గ్రామంలో ఎన్ఆర్ఇజిఎస్ పథకం క్రింద పంట నీటి కుంటల నిర్మాణ పనులను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ వి. ప్రద్యుమ్న కుమార్, ఎపిఒ బుల్లయ్య, ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా నీటి దినోత్సవం

ప్రజాశక్తి -బాపట్ల

నీటిని పొదుపుగా వినియోగించి భూగర్భ జలాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరూ గుర్తించేలా అవగాహన కల్పించాలని స్థానిక ఎన్‌టిఆర్ వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాల అసోసియేట్ డీన్ డి.డి.స్మిత్ తెలిపారు. ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా కళాశాల అధ్యాపకులు విద్యార్థులు నీటి పొదుపు పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలోబి. రవి బాబు , హెచ్‌వి. హేమకుమార్ , ఎస్. అశోక్ కుమార్ , కెవిఎస్ రామిరెడ్డి , బి. శ్రీనివాస్ రెడ్డి , విశ్రాంత అధ్యాపకులు విజయ్ కుమార్, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

: నీటిని పొదుపుగా వినియోగించకపోతే అనతి కాలంలోనే తీవ్రమైన నీటి ఎద్దడిని ఎదుర్కోవాల్సి వస్తుందని డ్వామా పీడీ విజయలక్ష్మి తెలిపారు. ఆహార శాస్త్ర సాంకేతిక కళాశాలలో ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో అంతర్జాతీయ జల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ అడుగంటుతున్న భూగర్భ జలాలను కాపాడి నీటి సమస్యను అధిగమించడానికి ప్రజలందరూ నీటినిపొదుపు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏడీ ఎం.సర్దార్ బేగ్, ఫోరం కార్యదర్శి సాయిబాబు, న్యాయవాది తోట రామాంజనేయులు, కరణం రవీంద్ర, మానం అప్పారావు, సహదేవుడు, సీనియర్ సిటిజన్ శంకర్‌రావు,

ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

అధ్యాపకులు సోమేశ్వర రావు, అరుణకుమారి, దిలీప్‌సెన్, సునీత పాల్గొన్నారు.

వేటపాలెం : నీటి వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ మినిస్ట్రీస్ ఆఫ్ జల జ్యోతి మిషన్ సైంటిస్ట్ ఎం. సుధీర్ కుమార్ తెలిపారు. స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో కళాశాల జాతీయ సేవా విభాగం వారి సహకారంతో వరల్డ్ వాటర్స్‌డే నిర్వహించారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, ప్రిన్సిపల్ కె. జగదీష్ బాబు, గెస్ట్ ఆఫ్ హానర్ టి. రఘురామ్, సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి టి. కిరణ్ కుమార్, యన్‌యస్‌యస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డి.జ్యోతి స్వరూప్, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యవసాయ గిడ్డంగులను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-బాపట్ల : రైతులు తాము పండించిన పంట ఉత్పత్తులనుప్రభుత్వ గిడ్డంగుల్లో నిల్వ చేసుకొని గిట్టుబాటు ధరలకు విక్రయించుకోవడం ద్వారా మంచి రాబడి వస్తుందని బాపట్ల వ్యవసాయ కళాశాలఅసోసియేట్ డీన్ పి. ప్రసూన రాణి తెలిపారు. వ్యవసాయ కళాశాల ఆర్థిక విభాగం ఆధ్వర్యంలో వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ అనుసంధాన శిక్షణలో భాగంగా బాపట్లలోని గిడ్డంగుల సంస్థలను రైతులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా బాపట్ల రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మేనేజర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యం ఇతర వ్యవసాయ ఉత్పత్తులను గిడ్డంగుల్లో ఎలా నిల్వ చేసుకోవాలని అనే అంశాన్ని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల ఆర్థిక శాస్త్ర అధిపతి కెఎన్. పాల్ , హైమజ్యోతి, కె. సుశీల, జి. అపర్ణ, శీతారాంబాబు, గిడ్డంగుల సిబ్బంది పాల్గొన్నారు.

చిరు ధాన్యాలతో ఆరోగ్యం

ప్రజాశక్తి- బాపట్ల : చిరుధాన్యాల ఆహారంతోనే ప్రజల ఆరోగ్య పరిరక్షణ ఆధారపడి ఉందని జన్యు మొక్కల శాస్త్ర విభాగం అధిపతి లాల్ అహ్మద్ తెలిపారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో చిరుధాన్యాల సాగుపై రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లాల్ అహమ్మద్ మాట్లాడుతూ చిరుధాన్యాలు పండించడమంటే ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించడమేనని తెలిపారు. అగ్రికల్చర్ మిషన్ కార్యదర్శి మండవ శ్రీనివాసరావు మాట్లాడుతూ చిరు ధాన్యాల్లోని ఆరోగ్య ఉపయోగాల గురించి వివరించారు. వ్యవసాయ వాతావరణ శాస్త్ర ఆచార్యులు కె. శ్రీనివాసరావు మాట్లాడుతూ సేంద్రియ పద్ధతిలో కలుపు మందులు ఉపయోగించకుండా చిరుధాన్యాలు ఎలా పండించాలో రైతులకు వివరించారు. కీటక శాస్త్ర విభాగ ప్రొఫెసర్ టి.మధుమతి చిరుధాన్యాల పంటలపై ఆశించే చీడపీడల నివారణకు రైతులు చేపట్టాల్సిన చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వినయ్ కుమార్, ఎన్. కిరణ్ కుమార్, ఎం. తుషార వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

మత్స్యసంపదతో ఆదాయ వృద్ధే లక్ష్యం

- అధికారులు ప్రణాళికలు రూపొందించాలి..
- కలెక్టర్ వెంకటమురళి

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

వ్యవసాయం, మత్స్య సంపద ఉత్పత్తుల విస్తీర్ణంతో ఆదాయ వృద్ధి అయ్యే లక్ష్యంగా అధికారులు ప్రణాళికలు రూపొం దించాలని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. వివిధ శాఖల అధికారులతో శనివారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఆయన సమావేశం నిర్వహించారు. వ్యవసాయ రంగంలో వద్ధిరేటు 10.70 శాతం లక్ష్యంతో అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. రసాయన ఎరువులు, పురుగు మందులు లేని సేంద్రియ వ్యవసాయంపై దష్టి సారించాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 28,184 హెక్టార్లలో సేంద్రియ వ్యవసాయం సాగు చేశామన్నారు. ఏడు శాతం ఉత్పత్తి పెరుగుదల అయ్యేలా 30,998 హెక్టార్లకు సేంద్రియ వ్యవసాయం సాగు లక్ష్యంతో ముందుకు వెళ్లాలన్నారు. తద్వారా జిల్లాకు రూ.4,943 కోట్లు ఆదాయం వచ్చేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. మత్స్య సంపద, ఆక్వా సాగు ద్వారా ఏడాది లో రూ.12,440 కోట్లు ఆదాయం లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ చెప్పారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, అనుబంధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఆక్వా సాగు పెంచడమే ధ్యేయం

మత్స్య శాఖ రాష్ట్ర కమిషనర్ రమాశంకర్‌నాయక్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రమాశంకర్ నాయక్‌కు స్వాగతం పలుకుతున్న కలెక్టర్

మత్స్య సంపద, ఆక్వా సాగు పెంచడమే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని మత్స్య శాఖ రాష్ట్ర కమిషనర్ రమాశంకర్ నాయక్ అన్నారు. బాపట్ల జిల్లా పర్యటనకు వచ్చిన కమిషనర్ రమాశంకర్ నాయక్ బాపట్ల కలెక్టరేట్‌కు శనివారం చేరుకున్నారు. కమిషనర్‌ను కలెక్టర్ జె.వెంకటమురళి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలిపారు. కమిషనర్‌ను కలిసిన వారిలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ ఉన్నారు. అనంతరం బాపట్ల, చీరాలల్లో ఉన్న రొయ్యల హేచరీలు, పోలీసీట్ యూనిట్లు, బయోఫ్లోక్ టెక్నాలజీతో నడిచే యూనిట్లు, రొయ్యల ఫామ్, ప్రాసెసింగ్ యూనిట్లను కమిషనర్ పరిశీలించారు. ఆయన వెంట జిల్లా మత్స్యశాఖ సహాయ సంచాలకులు బి కృష్ణ కిషోర్, మత్స్యశాఖ అధికారులు, ఆక్వా చెరువులు, ప్రాసెసింగ్ యూనిట్ల ప్రతినిధులు ఉన్నారు.

12 మంది పోలీసు అధికారులకు ఉగాది పురస్కారాలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వహించే 12 మంది ఉగాది పురస్కారాలను ప్రకటిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్పీ తిరుపతి పాండురంగ విఠలేశ్వర్‌కి ఉత్తమ సేవా పథకం, డిఎస్పీ జి.రామాంజనేయులుకు మహోన్నత సేవా పథకం, సీసీఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్, అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్‌కు సేవా పథకాలు వచ్చారు. జిల్లాలో విధులు నిర్వహిస్తున్న ఏడుగురు పోలీస్ సిబ్బందికి సేవా, ఒకరికి ఉత్తమ సేవా పథకాలు వచ్చాయి.

ప్రజల భాగస్వామ్యంతో 'నీటి సంరక్షణ'

- భావితరాలకు నీరందించాల్సిన బాధ్యత అందరిదీ..
- జలశక్తి కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి స్వామి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో అన్ని వర్గాల ప్రజలు ముఖ్యంగా రైతుల భాగస్వామ్యంతో నీటి సంరక్షణ కార్యక్రమాలను పటిష్టంగా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలాశ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. ఒంగోలులోని జిల్లా నీటి యాజమాన్య సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన జలశక్తి కేంద్రాన్ని శనివారం కలెక్టర్ ఎ.తమీమ్‌అన్సారియా, రాష్ట్ర పర్యాటకాభివద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీలతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపడుతున్న నీటి సంరక్షణ కార్యక్రమాల నమూనాలను పరిశీలించారు. అనంతరం జిల్లా నీటి యాజమాన్య సంస్థ కార్యాలయంలో నిర్మించనున్న రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్‌కు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా డ్వామా కార్యాలయంలో జలశక్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రకాశం జిల్లా మొత్తం క్షామపీడిత ప్రాంతమని, జిల్లాలో నీటి సంరక్షణ చాలా అవసరమన్నారు. జిల్లాలో వాటర్ గణాంకాల ప్రకారం 12 మండలాల్లో 93 గ్రామాల్లో భూగర్భ జలాలు బాగా అడుగంటాయని, ఈ ప్రాంతాల్లో భూగర్భ జలాల పెంపునకు నీటి సంరక్షణ చర్యలు

శింగరాయకొండలో కుంటను పరిశీలిస్తున్న కలెక్టర్, మంత్రి

చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లా నీటి యాజ్యమాన్య సంస్థతో పాటు ఇరిగేషన్, గ్రామీణ మంచినీటి సరఫరా, భూగర్భ జల శాఖలను సమన్వయం చేస్తూ డ్వామా కార్యాలయంలో జల శక్తి కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కేంద్రం నుండి జిల్లాలో నీటి సంబంధిత సమస్యలతో పాటు నీటి సంరక్షణకు చేపట్టే కార్యక్రమాలను పర్యవేక్షిస్తామన్నారు. రాబోవు మూడు, నాలుగు నెలల్లో నీటి సంరక్షణ పనులపై ప్రత్యేక దష్టి సారించామన్నారు. కార్యక్రమంలో డ్వామా పిడి జె. జోసఫ్ కుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ బాల శంకర రావు, భూగర్భ జల శాఖ డిడి విద్యాసాగర్, సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మా నాయక్ పాల్గొన్నారు.

ప్రతి నీటి బొట్టునూ ఉపయోగించుకోవాలి

శింగరాయకొండ: సమస్త జీవకోటికి నీరే ప్రాణాధారమని, జిల్లాలో చేపట్టే నీటి సంరక్షణ కార్యక్రమాల్లో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలాశ్రీ బాల వీరాంజనేయస్వామి పిలుపునిచ్చారు. శనివారం శింగరాయకొండ మండలం, కనుమళ్ల గ్రామంలో నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో నిర్మించనున్న ఫారం పాండ్ (రైతువారి కుంట)కు కలెక్టర్ తమీమ్‌అన్సారియాతో కలిసి మంత్రి స్వామి భూమి పూజ చేసి, నీటి సంరక్షణపై ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. శింగరాయకొండ గ్రామపంచాయతీ పరిధిలోని బాలాజీ నగర్ వద్ద పూర్తయిన రైతు వారి కుంటను ప్రారంభించారు. అనంతరం శింగరాయకొండలో రూ.2.30 లక్షలతో నిర్మించిన ఫారం పాండ్‌ను జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలిసి ప్రారంభించారు. మంత్రి స్వామి మాట్లాడుతూ ఉపాధి హామీ ద్వారా వీలైనంత మేరకు రైతులను భాగస్వాములను చేసి.. ప్రతి రైతూ పొలంలో ఫారం పాండ్‌లను నిర్మించుకొనేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డ్వామా పిడి జోసఫ్ కుమార్, సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మానాయక్, ఏపీవో సుధాకర్, తహశీల్దార్ టి.రవి, ఎండిఓ డి.జయమణి, పంచాయతీ కార్యదర్శులు ఎన్ జగదీష్, సునీత, నాయకులు వేల్పుల సింగయ్య, చీమకుర్తి కష్ణ, మించల బ్రహ్మయ్య, సన్నెబోయిన శ్రీనివాసులునాయుడు, ఎస్.కె సంధానిభాష, కూనపురెడ్డి వెంకట సుబ్బారావు, భైరపనేని మోహన్‌రావు, మోటుపల్లి వెంకటేశ్వర్లు, మలినేని సింగయ్య, సుదర్శి ప్రసాదరావు, చిగురుపాటి శేషగిరి, వేల్పుల వెంకటరావు, శీలం చంటి, నర్రా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శమూర్తి ఝాన్సీరాణి

నివాళులర్పించిన నూకసాని బాలాజీ, మేయర్ సుజాత

నివాళులర్పించిన నూకసాని బాలాజీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అందరినీ కలుపుకుపోయే మనస్తత్వం ఉన్న కందె ఝాన్సీరాణి ఆదర్శమూర్తి అని పలువురు వక్తలు కొనియాడారు. పిడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్, డిసిసి బ్యాంక్ ఎస్సీ ఎస్టీ డైరెక్టర్ల ఫోరం మాజీ కన్వీనర్ కందె శ్రీనివాసులు సతీమణి ఝాన్సీరాణికి పలువురు ఘన నివాళి అర్పించారు. ఒంగోలు నగర పరిధిలోని త్రోవగుంటలో ఝాన్సీ రాణి సంస్మరణ సభ శనివారం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక అభివద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత ఝాన్సీ రాణి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఝాన్సీరాణికి నివాళులర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, పిడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, టిడిపి సీనియర్ నాయకులు వై వి సుబ్బారావు, మంత్రి శ్రీనివాసరావు, ఒంగోలు ఏఎంసి మాజీ చైర్మన్లు శింగరాజు రాంబాబు కామేపల్లి శ్రీనివాసరావు, టిడిపి నగర అధ్యక్షులు కొరారి నాగేశ్వరరావు, కార్పొరేటర్లు అంబటి ప్రసాద్ రావు, బెంగళూరు నరసయ్య ఉన్నారు.

ప్రజాచైతన్య యాత్రలో సమస్యలు వెలుగులోకి..

క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి.. వాటి పరిష్కారం కోసం తీసుకోవలసిన చర్యల కోసం ప్రజా చైతన్య యాత్రలను సిపిఎం చేపట్టింది. ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో గ్రామాలు, పట్టణ వార్డుల్లో సిపిఎం నేతలు పర్యటించగా ప్రజలు స్థానిక సమస్యలను మొరపెట్టుకున్నారు. ప్రజాచైతన్య యాత్రలో భాగంగా తాగునీరు, మురుగునీటి సమస్య, వీధిలైట్లు లేకపోవడం, రోడ్ల సమస్యలు, దోమల విలయతాండవం, జగనన్న కాలనీల్లో తిష్ట వేసిన అనేక సమస్యలను స్థానికులు సిపిఎం నేతల ముందు ఏకరువు పెట్టారు. ప్రజాచైతన్య యాత్ర నిర్వహించిన ప్రాంతంలో నివేశనాస్థలాలు, విద్యుత్ స్తంభాలు లేక చీకట్లో కాలం గడుపుతూ విషపురుగుల బెడదతో భయం నీడలో పేదలు జీవనం గడుపుతున్న అంశాలు వెలుగుచూశాయి. గ్రామాల్లో ప్రజలకు కనీస సౌకర్యాలు లేక అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. వాటి పరిష్కారానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవలసి ఉంది. ప్రజాచైతన్య యాత్రలో గుర్తించిన సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఉద్యమ బాట పట్టింది. ప్రకాశం జిల్లా అభివృద్ధికి రూ.10 వేల కోట్లను కేటాయించాలని కోరుతూ కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టారు.

పశ్చిమ ప్రకాశం అభివృద్ధిలో భాగంగా ఉన్న వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సాచివేత ధోరణిని అవలంబిస్తోంది. వెలిగొండ పూర్తి కోసం కావలసిన నిధులను ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కూడా కేటాయించిన పరిస్థితి లేదు. మార్కాపురం జిల్లా ఏర్పాటు హామీ నెరవేరేలా లేదు. మార్కాపురం, బాపట్లల్లో మెడికల్ కళాశాల నిర్మాణం గురించి సాచివేత ధోరణిలో ఉంది. అన్నింటికీ పి4 నినాదంతో కాలయాపన చేస్తోంది. మార్కాపురం జిల్లా చేస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారని, ఆ హామీని నిలబెట్టుకోవాలని, వెలిగొండకు రూ.2 వేల కోట్లు కేటాయించాలని, మెడికల్ కళాశాలల నిర్మాణాలు ప్రభుత్వమే చేపట్టాలని కోరుతున్నారు. గత ఎన్నికల ముందు ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో పర్యటించిన చంద్రబాబు ఎన్నో హామీలిచ్చారు. కానీ నేడు ఆ హామీలలో ఏ ఒక్కటీ నెరవేర్చే పరిస్థితి కనిపించడం లేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 10 నెలల సమయం గడిచినా ఒక్క హామీ కూడా కార్యరూపం దాల్చిన పరిస్థితి లేదు. ఇటీవల మార్కాపురం వచ్చిన చంద్రబాబు ఎలాంటి ప్రకటన చేయకుండానే వెళ్లిపోయారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలంటూ సిపిఎం ప్రజాఉద్యమానికి శ్రీకారం చుట్టింది. ఈ మేరకు మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం, కోర్టు సెంటర్లో రాస్తారోకో చేపట్టారు.

అసెంబ్లీ సమావేశాలు ముగిశాయి. రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన ఈ సమావేశాల్లో ప్రతిపక్ష వైసిపికి చెందిన ఎమ్మెల్యేలు పాల్గొనలేదు. బడ్జెట్‌పై, తమ నియోజకవర్గాల్లో ఉన్న సమస్యలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై ఎమ్మెల్యేలు అనర్గళంగా మాట్లాడారు. ప్రాజెక్టుల పూర్తి కోసం, ఎన్నికల హామీల అమలుకు కావలసిన నిధులు అడిగారు. కానీ ఎలాంటి నిధుల కేటాయింపులు జరిగిన దాఖలాలు లేవు. ప్రకాశం, బాపట్ల జిల్లాల ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాల నుంచి రిక్తహస్తాలతో తిరిగి వచ్చినట్లయింది. నిధుల కేటాయింపులు ఏమీ లేకపోగా విజన్‌ల పేరుతో కాలయాపన చేస్తున్నారు. రాష్ట్ర విజన్‌తో మొదలుపెట్టి, జిల్లా విజన్, నియోజకవర్గ విజన్ ఇలా పలు రకాల విజన్‌లతో పలు రకాలు గణాంకాలతో ప్రకటనలు వస్తున్నాయి.. కానీ అభివృద్ధి నిధుల ఊసే ఉండటం లేదు. ప్రకాశం జిల్లాను కేంద్రం ఇటీవల వెనుకబడిన జిల్లాగా ప్రకటించింది. కానీ ఇందుకు అనుగుణంగా ఎలాంటి నిధుల కేటాయింపులూ జరిగిన పరిస్థితి లేదు.

పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. మార్చి మూడో వారం నుంచే భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. జూన్ మాసం వరకు ఎండ తీవ్రత, వడగాల్పులు ఎక్కువగా ఉండే ప్రమాదం ఉంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు తెలుపుతున్నారు. వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రజలు మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నీళ్లు, మజ్జిగ ఎక్కువగా తీసుకోవాలని, ఇంట్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలని తెలియజేస్తున్నారు.

ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో తాగునీటి సమస్య మొదలయింది. బాపట్ల జిలలోని సముద్రతీర ప్రాంతాలు, సాగర్, కృష్ణా జలాలు అందని గ్రామాల్లో కూడా తాగునీటి ఇబ్బందులు మొదలయ్యాయి. ప్రతి ఇంటికీ మంచినీటి కుళాయి లక్ష్యంగా నాలుగేళ్ల క్రితం మొదలు పెట్టిన జలజీవన్ మిషన్ పనులు నిధుల కొరతతో నిలిచిపోయాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక తిరిగి అంచనాలు రూపొందించారు. బాపట్ల జిల్లాకు జలజీవన్ మిషన్ కింద రూ.149 కోట్లతో 337 పనులు ఇటీవల మంజూరయ్యాయి. ప్రభుత్వం మంజూరు చేసిన పనులకు త్వరితంగా టెండర్లు పిలవాల్సి ఉంది. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ అమలు చేయాలి. నీటి సరఫరా పథకాలను, తాగునీటి బోర్ల మరమ్మతులు తక్షణమే చేపట్టడానికి అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలి.

- ప్రజాశక్తి, బాపట్ల జిల్లా